
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు పసమూలికలతో వైద్యచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు
జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :26 సంచిక :89 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు ఆదివారం 09 ఆగస్టు 2026 పేజీలు :12 వేల రూ5 /-


## ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**ఇంటర్నెట్ డెస్క్:** విపక్షాల ఆందోళనల నడుమ ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సోమవారం మూజువాణి ఓటుతో బిల్లును సభ ఆమోదించింది. అనంతరం లోక్‌సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు. ట్రైబ్యునళ్ల సారథులు, సభ్యుల అర్హతలు, నియామక ప్రక్రియలో సమర్థత, పారదర్శకతను పెంచి ఏకరూపతను సాధించాలని సుప్రీం కోర్టు గతంలో ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 'ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లు'ను సిద్ధం చేశారు. 'నేషనల్ ట్రైబ్యునల్ కమిషన్' ఏర్పాటుకు విధివిధానాలను దీనిలో పొందుపరిచారు. ఒక ఛైర్‌పర్సన్, నలుగురు సభ్యులతో ఇది ఏర్పాటవుతుంది. వీరిలో ఇద్దరు న్యాయ రంగం నుంచి, ఇద్దరు సాంకేతిక రంగం నుంచి ఉంటారు. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తిని గానీ, హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని గానీ కమిషన్ సారథిగా



నియమిస్తారు.

## బీసీల సెంట్రిక్ గా కవిత

**హైదరాబాద్, ఆగస్టు 10:**తెలంగాణ రక్షణ సేన పేరుతో కొత్త పార్టీ పెట్టుకున్న మాజీ ఎంపీ, మాజీ సీఎం కేసీఆర్ తనయ కవిత.. ఇప్పుడు వ్యూహం మార్చుకున్నట్టు తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు తెలంగాణ సెంటిమెంటు, ఉద్యమ కారులు.. వారి హక్కులు, ఉద్యోగాలు అంటూ.. రాజకీయ నినాదాలు చేసిన కవిత.. వీటి వల్ల వర్కవుట్ కాదని అర్థం చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె.. తన పంథాను సమూలంగా మార్చుకు న్నట్టు కనిపిస్తున్నారు.ప్రస్తుతం తెలంగాణలో బీసీ సామాజిక వర్గం అధికారిక లెక్కల ప్రకారం.. 43 శాతం మంది ఉన్నారు. అనధికారికంగా 50 శాతం వరకు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీలను తనవైపు తిప్పుకునే దిశగా కవిత రాజకీయాలకు పదును పెట్టినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం బీసీ ఓటు బ్యాంకు నికరంగా ఎవరికీ ఎడాప్ట్ కాలేదు. బీఆర్ఎస్ అయినా.. బీసీ గణనను తొలిసారి నిర్వహించామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీకైనా బీసీలు పూర్తిగా అంకితం కాలేదు. ఈ నేపథ్యంలో వారిని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు కవిత ప్రయత్నం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే బీసీల హక్కుల సాధన, ఏపీలో చేస్తున్న



బీసీల రక్షణ హక్కు చట్టం తరహాలో తెలంగాణలోనూ బీసీలకు రక్షణ హక్కు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. రాజకీయంగా అదేవిధంగా రాజ్యాంగ పరంగా కూడా.. బీసీలకు 50 శాతం పదవులు కేటాయించాలని కోరుతున్నారు. వాస్తవానికి కవిత - మిగతా3లో

## సాగర్ లో ఘనంగా వరుణయాగం

**నల్గొండ, ఆగస్టు 10:**రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులన్నీ జలకళతో నిండాలని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ ప్రాంగణంలో 'మహా వరుణ యాగం' ప్రారంభించింది. ఈ తెల్లవారుజామున నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి – పద్మావతి దంపతులు ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును శాస్త్రోక్తంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు.ఈ యాగం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే పూర్ణాహుతి కార్యక్రమంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై



పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ క్రతువులో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖలతో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. డ్యామ్‌లు, చెరువుల్లో నీటిమట్టాలు పెరిగి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంది.

## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ..

**హైదరాబాద్:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అత్యధికంగా




యాదాద్రి భువనగిరి జిల్లాలో - మిగతా3లో



## హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలి

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాశీచందర్ రావు పిలుపు**
**తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన . రాశీచందర్ రావు**
**ఆగస్టు 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'**
**పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి: ప్రధాని**

నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాశీచందర్ రావు కోరారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని, తన ఊరిలో, తన గల్లీలోని యువతతో కలిసి ఆయన తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు.అలాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ యాత్ర ఏ ఒక్క పార్టీకో, రాజకీయాలకో సంబంధించింది కాదని... మన భారతదేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, 'వికసిత భారత్' సంకల్పంతో చేపడుతున్న యాత్ర అని చెప్పారు. కాబట్టి హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎన్. రాశీచందర్ రావు పిలుపునిచ్చారు

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్..

**హైదరాబాద్, ఆగస్టు 10:**తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతోపాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పునకు అకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే, కేబినెట్ నుంచి ఒకరికి ఉద్వాసన పలుకుతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ.. ప్రస్తుతం ఆమేరకు అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం అందరిలో ఉత్కంఠ నెలకొంది.పక్క రాష్ట్రమైన కర్ణాటలో మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం తన ఫోకస్‌ను తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పెట్టినట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. పలువురు సీనియర్, జూనియర్ ఎమ్మెల్యే మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. పలు సందర్భాల్లో బహిరంగంగానూ మంత్రి పదవి దక్కలేదని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి పదవి కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఈసారి కేబినెట్ విస్తరణలో ఎవరికి అదృష్టం వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కేబినెట్ విస్తరణకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను భర్తీ చేయడంతో పాటు ప్రస్తుత



మంత్రుల శాఖల మార్పునకు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండు బెర్త్ లలో ఎస్టీ, రెడ్డి సామాజిక వర్గాల వారికి చాన్స్ దక్కే అవకాశం ఉంది. ఎస్టీ సామాజిక వర్గం నుంచి రేసులో రామచంద్రు నాయక్, బాలు నాయక్ లు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఒకరికి మంత్రి పదవి దక్కేఅవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు.. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, సుందర్శన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిల - మిగతా3లో

## మనుషులకు 'ఆధార్' లాగే.. భూములకూ 'భూధార్'



**మంత్రి పొంగులేటి**

**హనుమకొండ, ఆగస్టు 10:** జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. - మిగతా3లో

## తక్షణమే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయండి

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి..మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ**

**సిద్దిపేట:**రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాజకీయలకు అతీతంగా వెంటనే నీటి పంపింగ్ చేయండి వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలంటూ ఉత్తం కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రిజర్వాయర్ లలో నీటిని సకాలం లో నింపక పోవడం వల్ల పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్న హరీష్ రావు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాలోని రిజర్వాయర్లు అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్ లను నింపి సుమారు 4లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుండి మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి.ఒక వైపు ఎలినినో వల్ల తక్కువ వర్షభావం, మరో వైపు ప్రాజెక్టు ల్లో నీళ్ల లేక ఆందోళన లో అన్నదాతలు.

వానాకాలం పంట సాగు కు సాగు నీరు కోసం ఎదురు చూస్తున్న రైతాంగం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రిజర్వాయర్ లకు నీటిని



పంపింగ్ చేయాలని రైతుల పక్షాన లేఖ ద్వారా డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాలోని రిజర్వాయర్ లు అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, నృసింహ బస్వాపూర్ రిజర్వాయర్ లను నింపి సుమారు 4లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా మోటార్లను ఆన్ చేసి వెంటనే నీటి పంపింగ్ చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాజీ మంత్రి - మిగతా3లో

## సంపాదకీయం

# 'డిజిటల్' భారం సరికాదు!

ప్రారంభమై పదేళ్లు గడిచాక యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ద్వారా సాగే డిజిటల్ లావాదేవీలకు వడ్డింపు మొదలుకాబోతోంది. లోక్సభలో గురువారం గందర గోళం నెలకొన్నప్పుడు, ఎలాంటి చర్చా లేకుండా ఇందుకు సంబంధించిన బిల్లుఆమోదం పొందిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. తక్షణమే వర్తించకపోయినా భవిష్యత్తులో ఎప్పుడైనా యూపీఐ లావాదేవీలపై రుసుము వసూలు చేసేందుకు ఈ బిల్లు అధికారమిస్తోంది. ఫీజంటూ వసూలు చేస్తే రూ. 2,000కు మించిన లావాదేవీలపై, అది కూడా వార్షిక టర్నోవర్ కోటిన్నర మించే వ్యాపారులకే వర్తిస్తుందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. విధించబోయే ఫీజు కూడా ఒక్కో లావాదేవీకి 0.25 శాతం లేదా 0.5 శాతం ఉండొచ్చన్నది మరో మాట. సాధారణ యూపీఐ వినియోగదారులు సాగించే లావాదేవీలన్నీ ఎప్పటిలా యధాతథంగా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దీన్ని విశ్వసించలేం. ఆదాయం పెంచుకునేందుకు అవకాశం ఉన్నప్పుడు ఆ చట్టానికి ముందూ మునుపూ సవరణలు రాబోవని చెప్పలేం. ఆ సంగతలావుంచి తమపై రుద్దే ఈ చార్జీల్ని వ్యాపారులు వినియోగదారుకే బదిలీ చేస్తారు. ఆ అవకాశం లేకుండా తగిన నియంత్రణలు విధిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగలదా? దేశంలో ఆర్థిక సంస్కరణల ఆగమనంతోపాటే పాలకులు కొత్త రాగం అందు కున్నారు. ప్రభుత్వాలు పాలించాలి తప్ప వ్యాపారం చేయడమేమిటన్నదే దాని సారాంశం. ఆ వంకన లక్షలాదిమంది సిబ్బంది పనిచేసే దిగ్గజ పబ్లిక్ రంగ సంస్థలు అనేకం కనుమరుగయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణకు గర్వకారణంగా నిలిచి, ఆసియాలోనే అతిపెద్దదైన నిజాం షుగర్స్ కాస్తా ఆనాటి సీఎం చంద్రబాబు పుణ్యమా అని మూతబడింది. కోట్లాది రూపాయల విలువైన దాని ఆస్తుల్ని కారుచవగ్గా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. నిజాం షుగర్స్ మాదిరిగా మరెన్నో పబ్లిక్ రంగసంస్థలకు తాళాలుపడ్డాయి. వ్యాపారమంటే వదులుకున్నాయిగానీ... ప్రభుత్వాలకు వ్యాపార దృక్పథం పోలేదని యూపీఐ లావాదేవీలపై ఫీజు వసూలు ఆలోచన నిరూపిస్తోంది. యూపీఐ, రూపే వంటివి ఉచిత సేవలు అందించటంవల్ల తమవీసా, మాస్టర్కార్డ్ వగైరా ప్లాట్ఫాంలు ఎదగటంలేదన్న అమెరికా ఆక్రోశమే తాజా నిర్ణయానికి కారణమని కొందరి ఆరోపణ. బ్రెజిల్పై సైతం అమెరికా ఈ మాదిరి ఒత్తిడే తెచ్చినా అది అంగీకరించలేదని కూడా చెబుతున్నారు. వాటి నిజానిజాల సంగతలావుంచి, ప్రభుత్వం చెప్పే కారణాలు మాత్రం ఎప్పటినుంచో వింటున్నవే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ తడిసిమోపెడు భారమవుతున్నదని బ్యాంకులూ, పేమెంట్ ప్రాసెసర్లూ గగ్గోలు పెడుతుండటంవల్ల ఇది తప్పడం లేదట! లావాదేవీల నిర్వహణ భారంలోకొంతమేర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. దాంతోపాటు ఈ లావాదేవీలు పెరిగాకబ్యాంకులు తమ సిబ్బందిని తగ్గించుకోలేదా? ఆమేరకు వాటి ఖర్చు తగ్గలేదా? అదీగాక గత దశాబ్దకాలంలో బ్యాంకింగ్ సేవల చార్జీలు, కనీస మొత్తం ఖాతాలో లేదన్న కారణంతో వసూలు చేసే పెనాల్టీ, పరిమితికి మించిన లావాదేవీలపై చార్జీలు, ఎస్ఎంఎస్సందేశాలకని, డెబిట్ కార్డు నిర్వహణ వ్యయమని బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. ఇవన్నీ చాలకనా ఈ కొత్త ఆలోచనలు! ఈ పదేళ్లలో డిజిటల్ లావాదేవీలు అపారంగా పెరిగాయి. అయినా ఈ పెరుగుదల తగినంతగా లేదని ఆర్థిక నిపుణులంటున్నారు. గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే వగైరాలు వినియోగిస్తున్నవారు వాటిని బ్యాంకింగ్ సేవలుగా చూడటం లేదు... ఆ యాప్లను పర్స్గా పరిగణించి లావాదేవీలు జరుపుకొంటున్నారు. అలవాటు చేసినట్టే చేసి,దాన్నుంచి కూడా ఆదాయం పొందాలనుకోవటం సరికాదు. ప్రస్తుతం దేశంలో డిజిటల్ లావాదేవీల వినియోగదారుల సంఖ్య 50 కోట్లని చెబుతున్నారు. అయితే ఒక వినియోగదారు సగటున చేసే లావాదేవీలు చూస్తే ప్రపంచ స్థాయికన్నా తక్కువే. అలాగే లావాదేవీల్లో 86 శాతం రూ.500, అంతకన్నా తక్కువ మొత్తాలేనని అంటారు. మొదట్లో ఉన్నంత వృద్ధి ఇటీవలి సంవత్సరాల్లో కనబడటం లేదని కూడా అంటున్నారు. ఇదంతా ఏం చెబుతోంది? ఎంతో వెసులుబాటుగా, ఉపయోగకరంగా ఉన్న ఈ లావాదేవీలు మరింత విస్తరించాల్సిన తరుణంలో వాటిని నిరుత్సాహపరిచేలా, జనం మళ్లీ నగదు వైపు మొగ్గేలా చేయటం వింతకాదా? ప్రభుత్వం ఆలోచించాలి.

## రష్యా నుంచి భారత్కు

# రైలు మార్గం..

## వయా పాకిస్థాన్..!

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:**రష్యా నుంచి భారత్కు రైల్వే కనెక్టివిటీని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆ దేశ ఉప ప్రధాని మరాట్ ఖుస్నులిన్ ప్రతిపాదించారు. ఈ మార్గం తుర్క్మెనిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా సాగి హిందూ మహాసముద్రానికి చేరుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్తో అనుసంధానమయ్యే ఏ మార్గమైనా పరిశీలించేందుకు అనుకూలమేనని స్పష్టం చేశారు. బోస్ఫరస్, హర్మూజ్ జలసంధుల వద్ద ఎదురయ్యే భద్రతా, వాణిజ్యపరమైన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ భూభాగ మార్గాల అవసరం పెరుగుతోందని రష్యా భావిస్తోంది.రష్యా నుంచి భారత్కు రైలులో సరుకు రవాణా చేసే మార్గం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని కీలక సముద్ర వాణిజ్య మార్గాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో.. సముద్ర మార్గాలకు ప్రత్యామ్నాయంగా భారీ రైల్వే కారిడార్ను అభివృద్ధి చేసే అవకాశాన్ని రష్యా పరిశీలిస్తోంది. రష్యా ఉప ప్రధాని మరాట్ ఖుస్నులిన్ ఈ ప్రతిపాదనను ప్రస్తావించారు. రష్యా నుంచి హిందూ మహాసముద్రం వరకు రైల్వే లింక్ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆయన సూచించారు. తుర్క్మెనిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా ఈ రైల్వే మార్గాన్ని తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్కు చేరుకునే అవకాశం కల్పించే ఏ రూట్ అయినా తమకు పరిశీలనీయమేనని పేర్కొన్నారు.బోస్ఫరస్, హోర్ముజ్ జలసంధులపై ఆధారపడే అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు భద్రతాపరమైన ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో రష్యా ఈ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో



అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు నాలుగో వంతు, ప్రపంచ ఎల్ఎన్జీ సరఫరాల్లో దాదాపు ఐదో వంతు ఈ ప్రాంతం గుండా సాగుతుందని అంచనా. ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది.ఇటీవలి కాలంలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరగడంతో హర్మూజ్ జలసంధి ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సముద్ర మార్గాల్లో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు అవసరమని రష్యా భావిస్తోంది. రష్యా ప్రతిపాదనల ప్రకారం సాధ్యమైన రైల్వే కారిడార్ తుర్క్మెనిస్తాన్ నుంచి ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా హిందూ మహాసముద్రంకు చేరేలా ఉండనుంది. ఈ మార్గం పూర్తిగా అమలులోకి వస్తే రష్యాకు సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని కొంత మేర తగ్గించే అవకాశం ఉంటుంది.ముఖ్యంగా భారత్తో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ తరహా భూభాగ రవాణా మార్గం ఉపయోగపడే అవకాశం ఉందని రష్యా భావిస్తోంది. అయితే ప్రతిపాదిత మార్గంలో ఉన్న దేశాల భౌగోళిక, భద్రతా, రాజకీయ పరిస్థితులు, మౌలిక వసతులు వంటి అనేక అంశాలు ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను ప్రభావితం చేయనున్నాయి.రష్యా చేస్తున్న ప్రతిపాదనలో భారత్కు అనుసంధానం కల్పించే మార్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం కనిపిస్తోంది. భారత్కు చేరుకునే అవకాశం ఉన్న ఏ రూట్ అయినా పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా ఉప ప్రధాని పేర్కొనడం దీనికి సంకేతంగా భావిస్తున్నారు. ఇలాంటి రైల్వే కారిడార్ అందుబాటులోకి వస్తే రష్యా-భారత్ మధ్య సరుకు రవాణాకు కొత్త మార్గం ఏర్పడే అవకాశం ఉంటుంది. సముద్ర రవాణాలో అంతరాయాలు ఏర్పడిన సందర్భాల్లో ప్రత్యామ్నాయ మార్గంగా ఇది ఉపయోగపడవచ్చు. అయితే ఇది ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. మార్గం ఖరారు, నిర్మాణ వ్యయం, దేశాల మధ్య ఒప్పందాలు, భద్రతా అంశాలు వంటి అనేక దశలను దాటాల్సి ఉంటుంది.మొత్తంగా చూస్తే.. సముద్ర వాణిజ్య మార్గాల్లో పెరుగుతున్న భద్రతా సవాళ్లకు ప్రత్యామ్నాయంగా రష్యా భూభాగ రవాణా మార్గాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి హిందూ మహాసముద్రం, అక్కడి నుంచి భారత్తో కనెక్టివిటీ సాధ్యమైతే.. భవిష్యత్తులో రెండు దేశాల వాణిజ్య సంబంధాలకు ఇది కీలకమైన కొత్త మార్గంగా మారే అవకాశం ఉంది.

# విజయ్ వర్సెస్ స్టాలిన్

**చెన్నై, ఆగస్టు 10:**విజయ్ పిలిచారు.. స్టాలిన్ రాలేదు. డీఎంకే ఎంపీలు రాలేదు. అన్నాడీఎంకే కూడా దూరంగానే నిలిచింది. మరోవైపు కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, ఎండీఎంకేకు చెందిన ఎంపీలు మాత్రం విజయ్తో కలిసి కూర్చున్నారు. అంటే విజయ్ పిలుపును పూర్తిగా తిరస్కరించిన పరిస్థితి లేదు. అదే సమయంలో అన్ని పార్టీలను ఒకే వేదికపైకి తీసుకురావాలన్న లక్ష్యం కూడా పూర్తిగా నెరవేరలేదు. అందుకే ఈ సమావేశాన్ని విజయ్ విజయం అనీ.. వైఫల్యం అనీ ఒక్క మాటలో చెప్పలేం.అసలు డీలిమిటేషన్ అంటే నియోజకవర్గాల పునర్విభజన. జనాభా ప్రాతిపదికన లోక్సభ స్థానాలను పునఃసర్దుబాటు చేస్తే జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందన్నది తమిళనాడు పార్టీల ఆందోళన. కుటుంబ నియంత్రణ, జనాభా నియంత్రణ వంటి అంశాల్లో ముందున్న రాష్ట్రాలకు.. తర్వాత పెరిగిన జనాభా ఆధారంగా రాజకీయ ప్రాతినిధ్యం తగ్గించడం న్యాయం కాదన్న వాదన చాలాకాలంగా ఉంది. అందుకే డీలిమిటేషన్ తమిళనాడులో కేవలం నియోజకవర్గాల లెక్క కాదు.. రాష్ట్ర హక్కుల అంశంగా మారింది.ఈ అంశంపై డీఎంకే ఇప్పటికే పోరాటం చేస్తోంది. స్టాలిన్ నేతృత్వంలో గతంలోనే అఖిలపక్ష సమావేశాలు కూడా జరిగాయి. తమిళనాడుకు అన్యాయం జరగకూడదన్న వాదనను డీఎంకే జాతీయ స్థాయిలో కూడా వినిపించింది. అంటే డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటం విజయ్తో మొదలైంది కాదు. మరి ఇప్పుడు విజయ్ అదే అంశంపై ప్రత్యేకంగా ఎంపీల సమావేశం ఎందుకు పెట్టారు? అన్నదే అసలు రాజకీయ ప్రశ్న.ఇక్కడే విజయ్ రాజకీయ వ్యూహం కనిపిస్తోంది. ఒక సమస్యపై అన్ని పార్టీలను ఒకే టేబుల్ దగ్గరకు తీసుకురావడం ద్వారా తాను కేవలం ఒక పార్టీ అధినేతను కాదని.. తమిళనాడు ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని వెళ్లగల నాయకుడిననే ఇమేజ్ను నిర్మించుకోవాలని చూస్తున్నారా? అన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఎన్నికల్లో ప్రత్యర్థిని ఓడించడం ఒక రాజకీయ విజయం. కానీ ప్రత్యర్థి పార్టీలతో కూడా ఒక రాష్ట్ర ప్రయోజనం కోసం మాట్లాడగల స్థాయిని చూపించడం మరో రకమైన నాయకత్వ పరీక్ష.అయితే ఈ సమావేశానికి స్టాలిన్ రాకపోవడమే ఇప్పుడు విజయ్కి అతిపెద్ద రాజకీయ ప్రశ్నగా మారింది. స్టాలిన్ వచ్చి ఉంటే కథ మరోలా ఉండేది. విజయ్ పిలుపునకు స్పందించి స్టాలిన్ కూడా అదే వేదికపై కూర్చుని తమిళనాడు హక్కుల కోసం కలిసి పోరాడతామని ప్రకటించి ఉంటే.. విజయ్ రాజకీయ ఇమేజ్కు అది భారీ బూస్ట్ అయ్యేది. తనకంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న



స్టాలిన్ను కూడా ఒక సమస్యపై తన వేదికపైకి తీసుకురాగలిగాడనే ప్రచారం జరిగేది.కానీ స్టాలిన్ రాలేదు. డీఎంకే ఎంపీలు కూడా రాలేదు. ఇది విజయ్కు ఒకవైపు ఎదురుదెబ్బే. కానీ రాజకీయంగా మరో అవకాశం కూడా. ఎందుకంటే ఇప్పుడు విజయ్ ప్రజల్లో ఒక ప్రశ్నను బలంగా తీసుకెళ్లవచ్చు. తమిళనాడు కోసం అందరినీ పిలిచాను.. కలిసి మాట్లాడుదామని చెప్పాను. ఎవరు వచ్చారు? ఎవరు రాలేదనేది మీరు చూశారని చెప్పొచ్చు. రాజకీయాల్లో కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థి గైర్హాజరు కూడా ప్రచార ఆయుధంగా మారుతుంది. స్టాలిన్ విజయ్ వేదికపైకి వచ్చి ఉంటే.. విజయ్కి ఒక రోజు రాజకీయ మైలేజ్ వచ్చేది. రాకపోవడంతో.. విజయ్ దాన్ని ఒక నేరేటివ్గా మార్చుకునే అవకాశం వచ్చింది.అయితే ఇక్కడ మరో లెక్క ఉంది. తమిళనాడుకు చెందిన మొత్తం 57 మంది ఎంపీల్లో 20 మంది మాత్రమే సమావేశానికి రావడం అంటే దాదాపు 35 శాతం మంది మాత్రమే హాజరైనట్టే. మిగిలిన 37 మంది.. అంటే దాదాపు 65 శాతం మంది రాలేదు. కాబట్టి దీనిని అన్ని పార్టీల ఏకాభిప్రాయ సమావేశంగా చెప్పడం సాధ్యం కాదు. కానీ వచ్చిన 20 మంది వివిధ పార్టీలకు చెందినవారు కావడం మాత్రం విజయ్కు రాజకీయంగా ఉపయోగపడే అంశం.ముఖ్యంగా కాంగ్రెస్ రావడం.. డీఎంకే దూరంగా ఉండటం ఆసక్తికరమైన పరిణామం. డీఎంకేకు కాంగ్రెస్తో రాజకీయ సంబంధం ఉన్నప్పటికీ.. విజయ్ ఏర్పాటు చేసిన వేదికకు కాంగ్రెస్ ఎంపీలు రావడం ద్వారా డీలిమిటేషన్ను పార్టీ రాజకీయాలకు అతీతమైన అంశంగా చూడాలన్న వాదన బలపడింది. అయితే దీన్ని వెంటనే కాంగ్రెస్-డీఎంకే మధ్య విభేదాలకు సంకేతంగా చూడటం తొందరపాటే అవుతోంది. కానీ విజయ్ మాత్రం ఈ పరిణామాన్ని తన రాజకీయ ప్రయోజనానికి ఉపయోగించుకునే అవకాశం ఉంది.ఇప్పటివరకు తమిళ రాజకీయాల్లో ప్రధాన పోరు డీఎంకే వర్సెస్ అన్నాడీఎంకే. రెండు పెద్ద రాజకీయ ధృవాల చుట్టూనే ఎన్నికలు తిరిగేవి. ఇప్పుడు విజయ్ రంగంలోకి వచ్చారు. 2026 రాజకీయ సమీకరణాల్లో ఆయన ఎదుగుదలతో పాత లెక్కలకు కొత్త సవాలు ఎదురైంది. అందుకే డీలిమిటేషన్ వంటి రాష్ట్ర హక్కుల అంశం విజయ్కు కేవలం ఒక విధానపరమైన అంశం కాదు.. తన నాయకత్వాన్ని ప్రదర్శించుకునే రాజకీయ వేదిక కూడా.అయితే విజయ్ ముందున్న అసలు పరీక్ష ఇక్కడే ఉంది. ఒక సమావేశం పెట్టడం సులువు.. ఆ సమావేశాన్ని ఉద్యమంగా మార్చడం కష్టం. డీలిమిటేషన్పై నిజంగా పోరాడాలంటే పార్లమెంట్లో ఎంపీలను సమన్వయం చేయాలి. దక్షిణాది రాష్ట్రాలతో కలిసి వెళ్లాలి. కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. కేవలం తమిళనాడు ఎన్నికల రాజకీయాలకు పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అప్పుడు మాత్రమే విజయ్ "తమిళ హక్కుల కోసం అందరినీ కలిపే నాయకుడు" అనే ఇమేజ్ బలపడుతుంది.లేకపోతే డీఎంకే నుంచి మరో కౌంటర్ రావచ్చు. డీలిమిటేషన్పై మేము ఎప్పటి నుంచో పోరాడుతున్నాం. కొత్తగా విజయ్ వచ్చి మీటింగ్ పెట్టడం వల్ల ఇది కొత్త పోరాటం కాదని చెప్పే వీలుంది. అదే విజయ్కు పెద్ద సవాలు. ఎందుకంటే డీలిమిటేషన్ అనే అంశంపై స్టాలిన్కు రాజకీయ చరిత్ర ఉంది. విజయ్కు మాత్రం ఈ అంశంపై రాజకీయంగా కొత్త అధ్యాయం మొదలవుతోంది.అందుకే ఈ సమావేశానికి కేవలం "20 మంది ఎంపీలు వచ్చారు.. 37 మంది రాలేదు" అనే అంకెలతో చూడటం సరిపోదు. అసలు కథ.. ఎవరు వచ్చారు, ఎవరు రాలేదు.. ఎందుకు రాలేదు.. విజయ్ ఈ వేదికను తర్వాత ఎలా ఉపయోగించబోతున్నారు అన్నదే. స్టాలిన్ రాలేదు కాబట్టి విజయ్ ఓడిపోయారని చెప్పలేం. 20 మంది వచ్చారు కాబట్టి విజయ్ గెలిచారని కూడా చెప్పలేం. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. డీలిమిటేషన్ పోరాటం పాతదే.. దానిపై విజయ్ వేసిన రాజకీయ అడుగు మాత్రం కొత్తది.స్టాలిన్ దగ్గర ఈ అంశంపై అనుభవం ఉంది. విజయ్ దగ్గర కొత్త రాజకీయ ఉత్సాహం ఉంది. ఒకరి దగ్గర పోరాట చరిత్ర ఉంటే.. మరొకరు దానికి కొత్త రాజకీయ వేదికను నిర్మించాలనుకుంటున్నారు. అందుకే విజయ్ పిలుపు.. స్టాలిన్ దూరం అనేది కేవలం ఒక సమావేశం కథ కాదు.తమిళనాడు హక్కుల పేరుతో మొదలైన ఈ పోరు.. రేపటి తమిళ రాజకీయాల్లో నాయకత్వ పోరుగా మారుతుందా? డీలిమిటేషన్ సీట్లను మారుస్తుందో లేదో వేచి చూడాలి.

# సులభం కానున్న బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీ

జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యాన్ని నివారించి, ఆ ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సిద్ధమవుతోంది. నగరవాసుల సౌకర్యార్థం 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్' (సీఆర్ఎస్) పేరుతో సరికొత్త ఆన్లైన్ పోర్టల్ను అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తోంది. దీని ద్వారా ప్రజలు ఆన్లైన్లోనే జనన, మరణాలను సులువుగా నమోదు చేసుకుని, వేగంగా ధ్రువపత్రాలను పొందే వీలుంటుంది.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇటీవల అధికారులతో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. జనన, మరణాల నమోదు, సకాలంలో ధ్రువపత్రాల జారీ అనేది జీహెచ్ఎంసీ ప్రాథమిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే కొత్త పోర్టల్ పనితీరుతో పాటు జనన, మరణాల నమోదు చట్టంపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నూతన డిజిటల్ ప్లాట్ఫామ్ ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల పార్లమెంట్ ఆమోదించి, రాష్ట్రపతి సంతకంతో అమల్లోకి వచ్చిన జనన, మరణాల నమోదు (సవరణ) చట్టం-2026 నేపథ్యంలో జీహెచ్ఎంసీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. నూతన చట్టం ప్రకారం, జనన లేదా మరణాల నమోదులో జాప్యం జరిగితే కఠినమైన నిబంధనలు వర్తిస్తాయి.ఒకటి నుంచి రెండేళ్లలోపు జాప్యం జరిగితే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటితే మాత్రం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నుంచి మాత్రమే ఉత్తర్వులు పొందాల్సి ఉంటుంది. ఈ కఠిన నిబంధనల దృష్ట్యా, పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడటంలో జీహెచ్ఎంసీ ప్రవేశపెట్టనున్న 'సీఆర్ఎస్' పోర్టల్ కీలక పాత్ర పోషించనుంది.

# బిగ్ ప్లాన్ లో బీజేపీ

**హైదరాబాద్, ఆగస్టు 10:**తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత పట్టు సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న కమలనాథులు, ఈసారి ఎలాగైనా తెలంగాణ గద్దెనెక్కాలనే స్పష్టమైన దిశానిర్దేశంతో ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సమక్షంలో జరిగిన కీలక సమీక్షా సమావేశం, రాబోయే రోజుల్లో బీజేపీ అనుసరించబోయే రాజకీయ వ్యూహానికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించింది.తెలంగాణ బీజేపీకి ప్రధాన ప్రతిబంధకంగా మారిన పాత, కొత్త నేతల మధ్య విభేదాలను, అంతర్గత కలహాలను వెంటనే పక్కన పెట్టాలని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసింది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, రఘునందన్ రావు సహా ముఖ్య నేతలందరూ ఒకే తాటిపైకి వచ్చి పోరాడాలని అధిష్టానం స్పష్టం చేసింది. గతంలో కరీంనగర్, మేడ్చల్ అర్బన్, వికారాబాద్ జిల్లాల పార్టీ అధ్యక్షుల నియామకంపై నలుగుతున్న వివాదాలను సైతం బండి సంజయ్, ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డిల సూచనలకు ప్రాధాన్యం ఇస్తూ సర్దుబాటు చేయడం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఐక్యతను నింపే ప్రయత్నం జరిగింది.భవిష్యత్తులో బిఆర్ఎస్ లేదా ఇతర పార్టీలతో పొత్తులు ఉంటాయనే ప్రచారాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముగింపు పలికారు. రాబోయే ఎన్నికల్లో జీహెచ్ఎంసీ సహా ఏ ఎన్నికల్లోనైనా తెలంగాణలో ఏ ఇతర పార్టీతోనూ పొత్తు ఉండదని, ఒంటరిగానే పోటీ చేస్తామని తేల్చి చెప్పారు. జాతీయ స్థాయిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో సమీకరణాలు వేరైనా, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ స్వయం సమృద్ధి దృష్ట్యా ఒంటరి పోరాటమే శ్రేయస్కరమని పార్టీ భావిస్తోంది. గత ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో గణనీయమైన ఓటు బ్యాంకు సాధించామని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం సీట్ల సంఖ్య పెరిగితే సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత సత్తా సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా బీజేపీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, యువత సమస్యలపై పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ధర్నాలు,




నిరసనలు చేపడుతోంది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' వంటి ఫలాలను పేదలకు చేరకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందనే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు.మండల స్థాయి నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ప్రతి నెలా నిలకడగా సమీక్షలు నిర్వహిస్తూ, ప్రతీ మూడు నెలలకోసారి కేంద్రీయ నేతలు రాష్ట్రాన్ని సందర్శించేలా పక్కా ప్రణాళిక రూపుదిద్దుకుంది. నేతల మధ్య ఉన్న చిన్న చిన్న భేదాభిప్రాయాలు పక్కనబెట్టి, వ్యూహాత్మకంగా ముందుకు సాగితే తెలంగాణ పీఠం దక్కడం అసాధ్యమేమీ కాదని కమలనాథులు భావిస్తున్నారు.

**బండి సంజయ్ నివాసంలో సమావేశాలు..**

బీజేపీ అధిష్ఠానం తెలంగాణ రాజకీయాల్లో మరో మలుపు తీసుకుంటూ వ్యూహాత్మకంగా కదులుతోంది. ఒకవైపు వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే పంజాబ్, గుజరాత్‌లో గెలుపుపై దృష్టి సారించిన కమలం పార్టీ మరోవైపు దరక్షిణాన పట్టు బిగించే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా కర్ణాటక తర్వాత గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న తెలంగాణలో పార్టీలో జోష్ పెంచడంతోపాటు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగేలా వ్యూహాలు రూపొందిస్తోంది. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ పోరులో విజయం సాధించాలనే లక్ష్యంతో కేంద్ర స్థాయి నుంచి స్పష్టమైన దిశానిర్దేశం జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఢిల్లీని వేదికగా రాష్ట్ర నాయకుల సమావేశాలు జరగడం, పార్టీలో సమన్వయాన్ని పెంచే ప్రయత్నాలు ఈ వ్యూహానికి ప్రధాన అంశాలుగా మారాయి.పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రెండింటిలోనూ బలమైన పనితీరు చూపాలనే ఆలోచనతో బీజేపీ అధిష్టానం పని చేస్తోంది. హైదరాబాద్‌లోని మున్సిపల్ ఎన్నికలు పార్టీకి కీలక పరీక్షగా మారనున్న నేపథ్యంలో, రాష్ట్ర స్థాయి నాయకత్వం, కార్యకర్తల సమన్వయం, సంస్థాగత బలం పెంచే దిశగా చర్చలు సాగుతున్నాయి. కేవలం ఎన్నికల క్యాంపెయిన్‌కు మాత్రమే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక రాజకీయ బలాన్ని నిర్మించే దృష్టితో వ్యూహాలు రూపొందుతున్నట్లు అర్థమవుతోంది.ఢిల్లీలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసం రాష్ట్ర నాయకుల సమావేశాలకు ముఖ్య వేదికగా మారింది. ఇక్కడ జరుగుతున్న చర్చలు కేవలం సాధారణ సమావేశాలుగా కాకుండా, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలకు దారితీస్తున్నాయి. రాష్ట్ర స్థాయి నాయకులు, కేంద్ర నాయకత్వం మధ్య నేరుగా సంప్రదింపులు జరగడం వల్ల సమస్యలను త్వరగా గుర్తించి, పరిష్కార మార్గాలు చర్చించే అవకాశం ఏర్పడుతోంది. ఇది పార్టీలో కమ్యూనికేషన్ గ్యాప్‌ను తగ్గించే దిశగా ఉన్నట్లు కనిపిస్తోంది.పార్టీలోని వర్గ విభేదాలను అధిగమించి, ఐక్యంగా ముందుకు సాగాలనే సందేశం అధిష్టానం నుంచి స్పష్టంగా వస్తోంది. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో జరిగిన చర్చల్లో ఈ అంశం ప్రాధాన్యం పొందినట్లు సమాచారం. ఎన్నికల్లో విజయం సాధించాలంటే అంతర్గత సమస్యలు అడ్డంకిగా మారకూడదనే అవగాహనతో, నాయకుల మధ్య సమన్వయం పెంచే చర్యలు చేపట్టబడుతున్నాయి. ఇది పార్టీ సంస్థాగత బలాన్ని పెంచి, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెంచే అవకాశం కలిగిస్తుంది.ఢిల్లీలో జరుగుతున్న ఈ కదలికలు తెలంగాణలో బీజేపీ స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసే ప్రయత్నంగా భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు అంతర్గత ఐక్యతను నిర్ధారించుకోవడం, స్పష్టమైన బాధ్యతల పంపిణీ, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం వంటివి ఇప్పుడు ప్రాధాన్యం పొందుతున్నాయి. ఈ వ్యూహం ఎంతవరకు ఫలితాలు ఇస్తుందనేది రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, ప్రతిపక్షాల పనితీరు, ప్రజా స్పందనపై ఆధారపడి ఉంటుంది. అయితే అధిష్టానం స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడం, సమన్వయాన్ని ప్రోత్సహించడం పార్టీకి సానుకూల సంకేతంగా నిలుస్తోంది.మొత్తంమీద ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఈ చర్చలు, సమావేశాలు తెలంగాణలో బీజేపీ రాజకీయ వ్యూహాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికల లక్ష్యం, అంతర్గత ఐక్యత, సంస్థాగత సమన్వయం ఈ మూడు అంశాలపై దృష్టి సారించి అధిష్టానం ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది.

### ప్రజాప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని నియోజకవర్గాలకు

# సమాన అభివృద్ధి..సమాన ప్రాధాన్యత

**ప్రతిపక్షపార్టీ నాయకులు పొర్లుదండాలు పెట్టిన ప్రజాప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగవు**

ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా కలెక్టర్, సంబంధిత ఆయా శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి హనుమకొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిశంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది అందులో భాగంగా మొదట ఎల్కతుర్తి మండల కేంద్రంలో రూ.3.23 కోట్లతో నిర్మించ తలపెట్టిన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అనంతరం మండల కేంద్రంలో రూ. 3.25 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ) నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్భంగా విధ్యార్థినులకు ప్రభుత్వం అందించే హాస్టల్ లో అవసరమయ్యే వస్తువులను అందించడం జరిగింది. ఈ వేదికగా ూజ మరియు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విధ్యార్థినులను సత్కరించడం జరిగింది.అదేవిధంగా హుజూరాబాద్



నియోజకవర్గం కమలాపూర్ మండలంలో గూడూరు, కమలాపూర్, మర్రిపెల్లిగూడెం గ్రామాలకు చెందిన 394 డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్దిదారులకు కేటాయించే పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన సొంటిటికలను ప్రజాప్రభుత్వం సహకారం చేస్తుంది. పల్లె, పట్టణం తేడా లేకుండా కుల,మత, రాజకీయాలకతీతంగా అరులైన పేదలందరికీ ఇండ్లను అందిస్తున్నాం. ఏలాంటి పక్షపాతం లేకుండా గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు వందల కోట్ల నిధులు కేటాయించి నిర్మాణాలు, మౌళికవసతులను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తున్నాం.ఎన్నో ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత 10 ఏళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక విధ్వంసం చేసింది. రాష్ట్ర అభివృద్ధిని, పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి అప్పుల ఊబిలోకి నెట్టింది.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే కనీవినీ ఎరుగనిరీతిలో ప్రజాసంక్షేమం కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి ముందుకు సాగుతుంది.

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ

# మంత్రి పొంగులేటి వర్సెస్ పాడి కౌశిక్ రెడ్డి

**హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో ఉద్రిక్తత**

**మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్‌తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వాదం**

**గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో వేదికపైనే అభ్యంతరం తెలిపిన ఎమ్మెల్యే**

**ప్రభుత్వ వేదికపై రాజకీయాలు వద్దంటూ మంత్రులకు హితవు**

**ఇరువర్గాల నినాదాలతో జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. మంత్రుల ప్రసంగాలపై స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు, లబ్ధిదారులకు పట్టాల పంపిణీ నిమిత్తం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పనులను అసంపూర్తిగా వదిలేసిందని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తోందని వారు పేర్కొన్నారు.మంత్రుల వ్యాఖ్యలపై అదే వేదికపై ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే



స్పందించారు. ఈ ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమని, మంత్రులు వాస్తవ విరుద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అబద్ధాలు చెప్పవద్దు.. కేవలం నిజాలే మాట్లాడండి. ఇది రాజకీయాలు చేసే వేదిక కాదు, ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన చోటు" అని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రభుత్వ కార్యక్రమంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని మంత్రులపై ఆగ్రహం వెలిబుచ్చారు.ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## బీసీల సెంట్రిక్ గా కవిత

- మొదటి పేజీ తరువాయి

బీసీ కాకపోయినా.. ఆ వర్గాన్ని తనదైన శైలిలో తనవైపు తిప్పుకొనేందుకు బీసీల సమస్యలను భుజాని వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం నినాదాలకే పరిమితం కారాదని కూడా కవిత నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.బీసీల కోసం ఉద్యమం చేయాలనే దిశగా కవిత ఆలోచన చేస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంటు నుంచే ఆమె పని ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ వెయ్యి కార్లతో పార్లమెంటుకు పెరేడ్ నిర్వహించిన తరహాలో బీసీల కోసం.. వెయ్యి కార్లతో పార్లమెంటుకు పెరేడ్ నిర్వహించి.. ఢిల్లీ నుంచే తన వ్యూహాన్ని పెంచాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన కార్యాచరణపై ప్రస్తుతం కవిత కసరత్తు చేస్తున్నారు. ఇది అయిన తర్వాత.. రాష్ట్ర వ్యాప్తంగా బీసీల కోసం ఉద్యమం నిర్మించి.. జిల్లాల వారీగా పర్యటనలు చేయాలనినిర్ణయించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి ఇది ఏమేరకు వర్కువుట్ అవుతుందో చూడాలి.

## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ..

- మొదటి పేజీ తరువాయి

94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్..

- మొదటి పేజీ తరువాయి

పేర్లు వినిపిస్తున్నాయి.తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఎలాంటి ప్రాతినిధ్యం లేదు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ కొనసాగుతున్నారు. అయితే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి కేటాయించాలని స్థానిక నేతలు కోరుతున్నారు. అధిష్టానం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యం ఇస్తే.. ఆ జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలో ఎవరికో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. మరోవైపు.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేసులో సుందర్శన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. మరో పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ పూర్తవుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటుండగా.. వీరిలో ఎవరిని మంత్రి పదవి వరిస్తుందనేది ఉత్కంఠగా మారింది.ఈసారి మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ప్రస్తుత కేబినెట్‌లో కొనసాగుతున్న వారిలో ఒకరికి ఉద్వాసన పలికే అవకాశాల ఉన్నట్లుగా ఇటీవల కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే, ఇప్పుడు అలాంటిదేమీ లేదని తెలుస్తోంది. ఒకవేళ ప్రస్తుతం మంత్రివర్గంలో ఉన్న ఒకరికి ఉద్వాసన పలికితే అదే సామాజిక వర్గం నుంచి మరొకరికి చాన్స్ దక్కే అవకాశాలు ఉన్నాయి.

## మనుషులకు 'ఆధార్' లాగే.. భూములకూ 'భూధార్'

- మొదటి పేజీ తరువాయి

భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## తక్షణమే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయండి

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే హరీష్ రావు రైతుల పక్షాన లేఖ..ప్రస్తుత వానాకాలం పంట సీజన్ రైతులు ఇటు ఎలినినో వల్ల తక్కువ వర్షాభావం, అటు ప్రాజెక్టుల్లో రిజర్వాయర్ లలో నీటిని సకాలం లో నింపక పోవడం తద్వారా పంటల సాగు ముందుకు సాగక రైతులు తీవ్ర ఆందోళన లో ఉన్న విషయం లేఖలో పేర్కొన్నారు.. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే వరదను తద్వారా ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టి సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ లను ఆన్ చేసి రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీటి పంపింగ్ ప్రారంభించాలని రైతుల పక్షాన డిమాండ్ హరీష్ రావు లేఖ ద్వారా డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగం అయిన మిడ్ మానేరు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 27 టిఎంసి లు, ప్రస్తుతం సుమారు 22 టిఎంసి ల నీటి లభ్యత ఉందని అదేరకంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన గోదావరి లోని వరద నీటి లభ్యత కూడా ఏర్పడనుందన్నారు. ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని మిడ్ మానేరు నుండి మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించాలని, తద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగమైన అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్, నృసింహ బస్వాపూర్ తదితర రిజర్వాయర్ లను, వాటి పరిధిలోని చెరువులను, చెక్ డ్యామ్ ల అన్నింటిని నింపి సుమారు 4లక్షల ఎకరాల కు నీరందించేలా చర్యలు చేపట్టలన్నార రైతు సాగు ప్రయోజనాలు తీర్చడానికి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నీటి పంపింగ్ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నానని లేఖ ద్వారా చెప్పారు.అదేవిదంగా లోయర్ మానేరు డ్యామ్ ఎల్ఎండి పూర్తి నీటి సామర్థ్యం 24 టిఎం సి లు, ప్రస్తుత నీటి లభ్యత 6.9 టి ఎంసిలు ఉన్నాయి. మిడ్ మానేరు నుండి లోయర్ మానేరు ఎల్ఎండి కు నీటిని నింపి నీరు అందించి రైతులను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు..గత యాసంగి పంట లో కాళేశ్వరం ప్రాజెక్టు లోని పై రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలో 4లక్షల ఎకరాలు సాగు అయిన విషయం గుర్తించి ఈ వానాకాలం పంటకి అదేవిదంగా వచ్చే యాసంగి పంటకు కూడ సాగు నీరు అందించేల కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్ నింపి తద్వారా వాటి అనుసంధానం గా నిర్మించిన కాలువ లు, చెరువు లు చెక్ డ్యామ్ ల అన్నింటిని నింపి రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి రైతు ప్రయోజనాల. దృష్ట్యా రాజకీయలకు అతీతంగా వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించేల చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు.

## సైదాబాద్లో ఘనంగా బోనాల వేడుకలు..

**భవిష్యవాణి వినిపించిన దేవనమ్మ**

**హైదరాబాద్:**సైదాబాద్ డివిజన్ కరణ్బాగ్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉప ఆలయమైన శ్రీ రేణుక ఎల్లమ్మ, మహంకాళి, పోచమ్మ అమ్మవార్ల దేవాలయంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం అమ్మవారి ఆలయంలో నిర్వహించిన రంగం కార్యక్రమంలో దేవనమ్మ భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని ఆమె తెలిపారు. "నా భక్తులను అన్ని ఆపదల నుంచి కాపాడి, వారికి అండగా ఉంటాను. వివాహం, సంతానం కోసం పూజలు చేసే భక్తులను కరుణిస్తాను" అని దేవనమ్మ భవిష్యవాణి ద్వారా తెలిపారు. రంగం కార్యక్రమంలో అమ్మవారి భవిష్యవాణి వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా విన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకురాలు అనురాధ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

ఆదివారం 09 ఆగస్టు 2026

# భూపాలపల్లిలో డీజీపీ సీవీ ఆనంద్ పర్యటన



**భూపాలపల్లి:** ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా భూపాలపల్లి జిల్లాకు వచ్చిన డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులతో నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన జిమ్ సెంటర్ను ప్రారంభించి, సిబ్బంది ఆరోగ్యం, శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని డీజీపీ తెలిపారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

## పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్

**దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి కేటీఆర్ నివాళి**

**పెద్ది కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ**

**ప్రజల హృదయాల్లో పెద్ది చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడిన కేటీఆర్**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో సోమవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో నిర్మించనున్న మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టనున్నట్లు కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని అగ్రభాగాన నిలిచి నడిపించిన గొప్ప నాయకుడు పెద్ది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదు, ఎలా జీవించామన్నదే ప్రధానం. పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక్క పర్యాయం ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసేలా పనిచేశారు" అని వ్యాఖ్యానించారు. ఆయన అంత్యక్రియలకు పోటెత్తిన అశేష జనవాహిని, ప్రజల్లో ఆయనకు ఉన్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి, జులై 31న గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సేవలందించడంతో పాటు, 2018-2023 మధ్య కాలంలో నర్సంపేట ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించారు. కాగా, నిన్న ఆదివారం నాడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో పార్టీ తరఫున ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల పేరున ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున, ఆయన తల్లి సంక్షేమం కోసం రూ. 25 లక్షలను కేటాయించారు.

# కోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదు: రాంచందర్ రావు



**హైదరాబాద్, ఆగస్టు :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఈరోజు(సోమవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. కోర్ట్‌ను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణయాగం చేస్తే.. తాము రాష్ట్రంలో కాంగ్రెస్ కొట్టుకుపోవాలని వాయు యాగం చేస్తామన్నారు. వానాకాలం అంతా అయిపోయాక రేవంత్ రెడ్డిది ఇదో కొత్త నాటకమంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ఉన్న విషయం సీఎంకు తెలియదా అని రాంచందర్ రావు ప్రశ్నించారు.

# కోటి మందికిపైగా స్మార్ట్ రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాం: జగ్గారెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు(సోమవారం) తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయమన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. సభని 50 వేల మందితో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# టీపీసీసీలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు..


## సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యం



**హైదరాబాద్, ఆగస్టు 10:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) నిర్మాణంలో ముఖ్యమైన మార్పులు రాబోతున్నట్లు కనిపిస్తోంది. పార్టీ అధికార వర్గం ఒకే వ్యక్తి చేతుల్లో అధికారం కేంద్రీకరించకుండా, వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో కుల, వర్గ సమతుల్యతను కాపాడుకోవాలని వ్యూహాత్మకంగా టీపీసీసీ అడుగులు వేస్తోంది. పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలోనే ఈ విషయం ప్రధానంగా చర్చకు వచ్చింది. ఏఐసీసీ స్థాయి నుంచి టీపీసీసీలో నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలనే ప్రతిపాదనకు అంతా ఒకే చెప్పారు. ఇది స్థానిక నాయకత్వం, కేంద్ర నాయకత్వం మధ్య సమన్వయంతో జరుగుతున్న ప్రక్రియను సూచిస్తుంది. కేవలం ఒక చీఫ్‌పైనే భారం పడకుండా, బహుళ నాయకత్వ నమూనాను అమలు చేయాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ బీసీ నేపథ్యం నుంచి వచ్చినవారు కావడం ఈ నిర్ణయానికి మూలకారణం. ఒక వర్గం మాత్రమే ఆధిపత్యం చెలాయించకుండా, ఇతర సామాజిక వర్గాల నుంచి ప్రతినిధులను తీసుకురావాలనే స్పష్టమైన ఆలోచన ఉంది. దీని ద్వారా పార్టీ లోపలి అసంతృప్తిని తగ్గించి, విస్తృత సామాజిక ఆధారాన్ని బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అనిపిస్తోంది. సామాజికవర్గాల వారీగా సముత్యం పాటిస్తు నలుగురిని ఎంపిక చేసినట్లు తెలిసింది. ఇక ఆమోదముద్రే తరువాయి అని తెలుస్తోంది. ఎంపిక చేసిన నలుగురు పేర్లను పీసీసీ జాతీయ నాయకత్వానికి పంపినట్లు సమాచారం. ఎంపిక చేసినవారిలో ఎస్సీ వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ వర్గం నుంచి బలరాం నాయక్, మైనారిటీ వర్గం నుంచి అజ్మతుల్లా లేదా ఒబైదుల్లా, ఓసీ వర్గం నుంచి రోహిన్ రెడ్డి లేదా పద్మావతి రెడ్డికి అవకాశం దక్కనుంది. వర్కింగ్ ప్రెసిడెంట్లతోపాటు ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి కూడా చర్చనీయాంశమైంది. ఈ పదవికి జగ్గారెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. ప్రచార వ్యూహాలు, సందేశాల రూపకల్పనలో అనుభవం ఉన్న నాయకులను ముందుంచడం పార్టీ ప్రచార యంత్రాంగాన్ని బలోపేతం చేసే ప్రయత్నంగా చూడవచ్చు. నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం టీపీసీసీని మరింత వికేంద్రీకృతంగా మార్చగలదు. ఒకే వ్యక్తి నిర్ణయాలపై ఆధారపడకుండా, వివిధ వర్గాలు, ప్రాంతాలు, సమస్యలపై సమాంతరంగా పని చేసే అవకాశం ఏర్పడుతుంది. అయితే, ఇలాంటి బహుళ నాయకత్వ నమూనా విజయవంతం కావాలంటే స్పష్టమైన బాధ్యతల పంపిణీ, సమన్వయం అవసరం. లేకపోతే అంతర్గత పోటీలు, సంకేతాల గందరగోళం ఏర్పడే అవకాశం కూడా ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ తన సామాజిక ఆధారాన్ని విస్తృతం చేసుకోవాలని, అంతర్గత సమతుల్యతను కాపాడుకోవాలని టీపీసీసీ చూస్తున్నట్లు స్పష్టమవుతోంది. తదుపరి నిర్ణయాలు ఎలా ఉంటాయో, ఎవరు కచ్చితంగా ఎంపిక అవుతారో చూడాలి.

# మళ్లీ జలజగడం...

**హైదరాబాద్, ఆగస్టు 10:** తెలంగాణలో ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే సెంటిమెంట్ రగులుతోంది. ప్రధానంగా "నీటి సెంటిమెంట్" తో ప్రతిపక్ష బీఆర్ఎస్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నిస్తుంది. తెలంగాణకు దక్కాల్సిన నీటిని ఏపీకి తరలిస్తున్నారని, గోదావరి, కృష్ణా నదీ జలాలపై రగడ మొదలయింది. తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్ కు తాకట్టు పెడుతున్నారంటూ గులాబీ పార్టీ కాంగ్రెస్ పై మండి పడుతుంది. తన గురువు చంద్రబాబు కోసం గోదావరి, కృష్ణా నీటిని తెలంగాణకు దక్కకుండా ఏపీకి తరలించుకు పోతున్నా మౌనంగా ఉంటున్నారని ఆరోపణలను గుప్పిస్తుంది. దీనికి కాంగ్రెస్ పార్టీ ఘాటుగా కౌంటర్ ఇస్తుంది. తెలంగాణ చరిత్ర తెలంగాణ రాజకీయాల్లో 'నీళ్లు' అనేది కేవలం వనరు మాత్రమే కాదు, ఉద్యమ పునాది నుంచి బలమైన భావోద్వేగ సెంటిమెంట్. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో "నీళ్లు, నిధులు, నియామకాలు" నినాదంలో నీళ్లే ప్రథమ స్థానంలో నిలిచాయి. సమైక్య రాష్ట్రంలో ప్రాజెక్టుల విషయంలో జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ రాజకీయ పార్టీలు ఎప్పుడూ ప్రజలను ఏకం చేస్తుంటాయి. తెలంగాణ ఉద్యమం వచ్చిందే నీళ్లు, నిధులు, నియామకాలు. సెంటిమెంట్ మానంగా దక్కాల్సిన కృష్ణా, గోదావరి జలాలు పాలకుల నిర్లక్ష్యంతో సీమాంధ్రకు తరలిపోయాయనే ఆవేదన తెలంగాణ సమాజంలో ఉండేది. తాగు, సాగునీరు అందక ఎండిన భూములు, వలసల నేపథ్యమే తెలంగాణ రాజకీయ అస్తిత్వానికి ప్రధాన ప్రాతిపదికగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా నీటి హక్కుల రక్షణే ప్రధాన అజెండాగా సాగుతోంది. గోదావరి, కృష్ణా నదీ జలాల కేటాయింపులు, బోర్డుల సమావేశాల అజెండాలు రాష్ట్రంలో తరచూ తీవ్ర రాజకీయ రగడకు దారితీస్తున్నాయి. పక్క రాష్ట్రాల ప్రాజెక్టుల విస్తరణ లేదా కొత్త ప్రతిపాదనలు పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుల విషయంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమదే నీటి హక్కుల పరిరక్షణ అంటుంటే, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ తదితర ప్రతిపక్షాలు సెంటిమెంట్ అస్త్రం ప్రయోగిస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల ప్రారంభాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే కీలక శక్తిగా ఉంటాయి. నీటి కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందనే చిన్న సంకేతం కూడా తెలంగాణలో వెంటనే బలమైన రాజకీయ వ్యతిరేకతను, సెంటిమెంట్‌ను రగిలిస్తుంది. మరి ఈ సెంటిమెంట్ ఎప్పటి వరకూ కొనసాగిస్తారో.. ఎవరు అధిగమించి అధికారాన్ని చేపడతారో చూడాల్సి ఉంది.




# 95 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కు గ్రీన్‌సిగ్నల్




**హైదరాబాద్, ఆగస్టు 10:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 100 టీపీఎస్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా.. ఇప్పటికే తొలి మోడల్ పాఠశాలగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో ఏర్పాటు చేసిన స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించేలా సదుపాయాలు కల్పించారు. తాజాగా మరో 95 పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. వీటి నిర్మాణానికి మొత్తం రూ.928 కోట్ల వరకు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఒక్కో పాఠశాలకు భూమి, భవన పరిమాణం, మౌలిక సదుపాయాలను బట్టి సుమారు రూ.8 కోట్ల నుంచి రూ.14 కోట్ల వరకు ఖర్చు కానుంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అంచనాలు రూపొందించి పాఠశాల విద్యాశాఖకు పంపించారు. 95 పాఠశాలల నిర్మాణాలకు అవసరమైన పరిపాలనా అనుమతుల కోసం పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యమంత్రి ఆమోదం అనంతరం ఉత్తర్వులు వెలువడితే టెండర్ల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. వీలైనంత త్వరగా పనులు మొదలుపెట్టి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా 2027-28 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేయాలన్న నిర్ణయం నేపథ్యంలో టీపీఎస్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం పెరిగింది. ఈ పాఠశాలలకు అవసరమైన నిధుల్లో 70 శాతం, అంటే సుమారు రూ.650 కోట్లను ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రుణం ద్వారా సమకూర్చాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. మిగిలిన 30 శాతం నిధులను రాష్ట్ర బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏఐఐబీ, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి భారీగా రుణాలు సమీకరించే ప్రణాళికలో భాగంగానే ఈ నిధులను వినియోగించనుంది. రుణం అందడంలో ఆలస్యం ఏర్పడినా పనులు ఆగిపోకుండా రాష్ట్ర నిధులతో తొలిదశ నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులు యోచిస్తున్నారు. ఏఐఐబీ తరఫున కన్సల్టెన్సీ ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తూ సంబంధిత అధికారులతో ప్రాజెక్టు అమలు, మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రమాణాలపై చర్చలు జరుపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. టీపీఎస్‌లను కేవలం పాఠశాల భవనాలుగా కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనువైన క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కనీసం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఇప్పటికే కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందించేలా మౌలిక వసతులు కల్పించనున్నారు. తరగతి గదులతోపాటు డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, లైబ్రరీలు, ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన వసతులు, రవాణా సౌకర్యాలను కల్పించనున్నారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే ఆధునిక తరగతి గదులు, లైబ్రరీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ ల్యాబ్‌లు, డిజిటల్ క్లాసులు, క్రీడా వసతులు, ఉచిత రవాణా వంటి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడంతోపాటు పాలు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇప్పటికే అచ్చంపేట, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు రెండేసి టీపీఎస్‌లు మంజూరు కాగా.. గజ్వేల్‌కు కూడా పాఠశాలను కేటాయించారు. ఆరుట్లలో ప్రారంభమైన తొలి టీపీఎస్ నమూనాగా మిగిలిన పాఠశాలలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా 100 టీపీఎస్‌ల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంచి, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

# మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం..

**ఒకరు మృతి**

**హైదరాబాద్:** కొండాపూర్ ఆర్టీఓ ఆఫీస్ సమీపంలో తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన థార్ వాహనం, ద్విచక్ర వాహనాన్ని వేనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద ఘటన లో బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి, అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు వనపర్తి జిల్లాకు చెందిన చెల్లా శ్రీనివాసులు (50) గా గుర్తించారు. ప్రమాదంలో బైక్ నడుపుతున్న శివకుమార్కు స్వల్ప గాయాలు అయ్యాయి. శ్రీనివాస్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హస్పటల్ కు తరలించారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రియాంక తండ్రిని ఓదార్చిన మంత్రి వాకిటి

**సికింద్రాబాద్:** గాంధీ ఆస్పత్రిలోని మార్చురీలో మెడికో విద్యార్థి ప్రియాంక భౌతికకాయానికి మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ తదితరులు నివాళులు అర్పించారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రియాంక తండ్రిని ఓదార్చి ధైర్యం చెప్పారు. మంత్రి మాట్లాడుతూ ప్రియాంక ఘటన అత్యంత దురదృష్టకరం. ప్రియాంక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మాకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం ఆవశ్యకరమని అన్నారు. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. చట్టాల్లో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని తప్పించుకోకుండా కఠినంతరం చేయాలని అన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

**వరంగల్:** నర్సంపేటలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు నిర్మించిన గద్దెను మున్సిపల్ అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ నేత మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్కుమార్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గద్దె కూల్చివేతను నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. ప్రజా సేవ చేసిన దివంగత నేత పెద్ది సుదర్శన్రెడ్డి స్మారకంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించిన గద్దెను మున్సిపల్ అధికారులు కూల్చివేయడం సరికాదన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు

# లక్ష్యాన్ని ఛేదించేందుకు ఇష్టంతో అభ్యసించాలి...

**రాణించేందుకు పేదరికం అడ్డంకి కాదు**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 10( స్కై న్యూస్)** ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో రాణించేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసిస్తే లక్ష్యాన్ని సాధించేందుకు పేదరికం అడ్డంకి కాదని మునిసిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ సీనియర్ లెక్చరర్ మాసయ్య ట్రస్ట్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బయ్య అన్నారు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థలలో విద్యను అభ్యసించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మహాత్మ జ్యోతి బాపులే చారిటబుల్ ట్రస్ట్ మరియు బీసీ టీచర్స్ అసోసియేషన్ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ క్లాస్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ 10 మరియు ఇంటర్మీడియట్ తరగతులలో విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సన్మార్గంలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగితే అన్ని అవకాశాలు తమ వద్దకే వస్తాయని వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు



స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో బాల బాలికలు పోటీపడి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు విజయ లక్ష్యాన్ని చేరుకునేందుకు పేదరికం అడ్డం కాదని ఎందరో మహానుభావులు నిరూపించారని వివరించారు విద్యార్థులకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు కార్యక్రమంలో బీసీటిఏ



జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి మాసయ్య రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నారాయణ గౌడ్ క్లాస్ మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ బీచిటిఏ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ డిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు సురేష్ రాములు సుదర్శన్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# ట్రేడ్ యూనియన్ నాయకత్వం ద్వారానే హక్కులు సాధ్యం...

**సంస్థకు సహకరిస్తూనే సమస్యలపై పోరాటం.**

**బ్లీయాస్ సౌత్ జోనల్ జనరల్ సెక్రెటరీ మలిశెట్టి బాలస్వామి.**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 10( స్కై న్యూస్)**ఎల్ఐసి ఏజెంట్ల హక్కులను కాపాడేందుకు బి ఎం ఎస్ కు అనుబంధంగా బ్లీయాస్ సంఘం కృషి చేస్తుందని బ్లీయాస్ సౌత్ జోనల్ జనరల్ సెక్రెటరీ మలిశెట్టి బాలస్వామి అన్నారు జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బి.ఎం.ఎస్ పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని వివరించారు . బి ఎం ఎస్ కు అనుబంధంగా ఏర్పడిన భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ సంఘం ఆధ్వర్యంలో కూడా ఎన్నో సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకోవచ్చు పోరాటాలు నిర్వహించి వాటిని కాపాడడం జరిగిందని తెలిపారు. త్యాగం తపస్సు బలిదానం అనే భావాలను కార్మికుల్లో పెంపొందిస్తూ 1955 జూలై 23న జాతీయవాది ప్రముఖ కార్మిక నాయకులు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో బి ఎం ఎస్ ను స్థాపించినట్లు తెలిపారు



గ్రాచుటీ మూడు లక్షల నుండి 5 లక్షలకు పెంచడంలో యూనియన్ కృషి చేయడం జరిగిందని అదేవిధంగా క్లబ్ బ్యాక్ కమిషన్ నిర్ణయాన్ని రద్దు చేయించే విషయంలో ఫైనాన్స్ మినిస్ట్రీ తో చర్చలు జరిపి ఏజెంట్ల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేశామని వివరించారు. ఇన్సూరెన్స్ పై జిఎస్టి మినహాయింపు సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కీలక చర్చలు జరిపామని తెలిపారు ఏజెంట్లు ఎదుర్కొంటున్న



ప్రతి సమస్యను యూనియన్ తన సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు అనంతరం నూతన అడాహక్ కమిటీని ఏర్పాటు చేశారు అధ్యక్షులుగా కారువంగా పావులు ప్రధాన కార్యదర్శిగా పసుపుల లక్ష్మయ్య కోశాధికారిగా కుంభం ప్రకాష్ గౌడ్ లను నియమించారు ఈ సమావేశాల్లో అఖిలభారత ఈసీ సభ్యులు ఆర్ రాములు హైదరాబాద్ డివిజన్ జనరల్ సెక్రెటరీ భాను ప్రకాష్ జడ్చర్ల బ్రాంచ్ అధ్యక్షుడు శోభన్ బాబు తో పాటు స్థానిక యూనియన్ నాయకులు సుఖ జీవన్ రెడ్డి బాదం శ్రీనివాసులు శ్రీనివాసులు ఏజెంట్లు పాల్గొన్నారు

## బలోపేతమే లక్ష్యంగా గ్రామాలలో కమిటీలను పూర్తి చేయాలి...



**నాగర్ కర్నూల్ ఆగస్టు 10( స్కై న్యూస్)** సంస్థాగతంగా బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు సెక్టార్ కమిటీలను త్వరితగతిన భర్తీ చేసి అక్టోబర్ 9న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ పార్లమెంటు ఇంచార్జ్ కళ్యాణ్ జిల్లా అధ్యక్షుడు బోనాసి రామచందర్ కోరారు సోమవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ ప్రతి నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో సెక్టార్ కమిటీలను బూత్ కమిటీలను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వాల వైఫల్యాలపై పోరాటాలకు సిద్ధం అయ్యేలా కార్యాచరణ రూపొందించుకొని ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. గ్రామ కమిటీల పార్టీకి పట్టుకొమ్మలని ప్రజలలో విశ్వాసం నెలకొల్పుతాయన్నారు ఈ సందర్భంగా తూడుకుర్తి గ్రామ నూతన సెక్టార్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దేవరపాక రాముడు ప్రధాన కార్యదర్శిగా నాగపురి రాజశేఖర్ నియమించారు సమావేశంలో కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇన్చార్జి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి బోనాసి భాస్కర్ కార్యదర్శి మధు కోశాధికారి నాగరాజ్ నాయకులు శంకర్ హర్ష ముదిరాజ్ ఆంజనేయులు రాముడు అశోక్ వెంకటేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అసోంలో మృతుల సంఖ్య 100కు చేరిక

**గువహటి:**అసోంలో కొనసాగుతున్న వరదలతో మృతుల సంఖ్య 100కు చేరింది. సివసాగర్లో ఒక మరణాన్ని పొరపాటున రెండుసార్లు నమోదు చేయడంతో ఆ జిల్లా మృతుల సంఖ్యను 50 నుంచి 49కి సవరించారు. కచార్లో 22, కరీంగంజ్లో 9, గోలాఘాట్లో 8 మంది మృతి చెందారు. వరదలతో జోర్హాట్ జిల్లాలో 304 గ్రామాల్లో 1.66 లక్షల మంది ప్రభావితమయ్యారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# 19నుండి 23వరకు ప్రతిష్టలు

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 10స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం , గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం నిర్మాణము పూర్తి అయినది. ప్రతిష్ట, ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు ఆగస్టు తేది 19 నుండి 23 లో తేది వరకు ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా ద్వజ స్తంభము మరియు హోమం, పూజా కార్యక్రమాలు ఉంటాయి.మరియు 23వ తేదీ ప్రతిష్ట రోజు అన్నదాన కార్యక్రమము ఉంటుంది. ఇట్టి అన్నప్రసాద వితరణ చేయుటకు మంచి సహృదయంతో ముందుకొచ్చిన స్నేహశీలి, ఎన్నో సంఘ సేవలు, ధార్మిక సేవలలో భాగంగా గద్వాల నది అగ్రహారం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి పురాతనమైన గుడికి అధ్యక్షుడిగా ఉండి ఆ గుడిని ఎంతో అందంగా, ఆకర్షణీయంగా తయారవుతుంది భక్తులను, దాతలను విశేషం గా ఆకర్షించి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సుందర ఆద్యాత్మిక ప్రదేశంగా తీర్చి దిద్దారు. అదేవిధంగా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సహకారంతో ప్రతి రోజు పేదలకు అన్నదానము చేయిస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ యొక్కదాత శ్రీమతి ఒ శ్రీ మరిడి సుమలత శ్రీకాంత్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు) గారు ప్రతిష్ట రోజు సుమారు5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడానికి విరాళం వ్రాసిన ఈ దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు నల్లకుంట శివాలయం కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి కృపా కటాక్ష లబ్ధి ఈ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ పరమశివుడిని కోరుచున్నాము.



**భక్తులకు విజ్ఞప్తి.**

నల్లకుంట శివాలయం నిర్మాణం పూర్తి అయినది. ఆగస్టు 19 నుండి 23 వ తారీకు వరకు ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు, శివలింగం,వినాయకుడు, కుమారస్వామి మరియు ధ్వజస్థంభం ప్రతిష్టలు,పూజలు, యజ్ఞ కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి ఇట్టి కార్యక్రమములో ఆర్థికంగా మీ వంతు సహకారాలు అందివ్వదలిచిన వారు ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేస్తే మీ ఇంటికి వచ్చి స్వీకరిస్తాం. ఈ పుణ్య కార్యక్రమాలలో మీరు కూడా బాగస్వామ్యులై ఆ శివుని కృపను మీరు, మీ కుటుంబ సభ్యులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ...నల్లకుంట శివాలయ కమిటీ ఈరోజు విరాల సేకరణలో పాల్గొన్న. నల్లకుంట **శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్** ఉపాధ్యక్షులు. గుమ్మడం గోపాల్. వెంకట్ రాములు టీచర్. కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి. కార్యదర్శి. సోనీ వెంకటేష్. ఈరోజు విరాళాల సేకరణలో పాల్గొనడం జరిగినది.

# త్రివర్ణ పతాకం అంకితభావానికి ప్రతీక.

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి**

**జోగులాంబ గద్వాల ఆగస్టు 10( స్కై న్యూస్)** త్రివర్ణ పతాకం దేశ గర్వానికి వైభవానికి కీర్తికి దేశం పట్ల ప్రజల అచంచల అంకితభావానికి ప్రతీక అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి అన్నారు సోమవారం ఐజ మండల కేంద్రంలోని ఆయన నివాస గృహంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ పట్టణ అధ్యక్షుడు తెలుగు నరసింహ నాయకులు అంజి సురేష్ పవన్ రాజు కొండల్ రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గడ్డివాములు దగ్ధమై నష్టపోయిన లింగందన్న గ్రామ రైతులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 10 (స్కై న్యూస్):** ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమై నష్టపోయిన లింగందన్న గ్రామ రైతులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అండగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని లింగందన్న గ్రామంలో నాగిళ్ల కృష్ణ, నాగిళ్ల నర్సింహ, నాగిళ్ల జంగయ్య తదితర రైతుల




గడ్డివాములు ప్రమాదవశాత్తు తగలబడడంతో వారు తీవ్రంగా నష్టపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి బాధిత రైతు కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత రైతు కుటుంబాలకు తన వంతు సహాయంగా తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి కూడా తగిన సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగందన్న సర్పంచ్ నాగిళ్ల వెంకట్, ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య, పోమాల్‌పల్లి స్వప్న భూపాల్ రెడ్డి, తుపుగడ్డ తండా సర్పంచ్ ఛౌర్య, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, క్రిష్ణయ్య, మధుసూదన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు రామ్ రెడ్డి, సుదర్శన్ గుప్త, తిరుపతి, సహదేవ్, శివ యాదవ్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, చిన్న రామస్వామి, జంగయ్య, నర్సింహ, గుత్తి పండు, సుకుమార్ రెడ్డి, గోపాల్ గౌడ్, బాలావామి, మంగలి శ్రీను, భరత్, సతీష్, హరీష్, అంజయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థి ప్రియాంక మృతికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, దిగ్భ్రాంతి వ్యక్తం

**తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య..**

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 10(స్కై న్యూస్):**వైద్యురాలిగా ఎంతో మందికి వైద్య సేవలు అందించాల్సిన ప్రియాంక మృతి చెందడం చాలా బాధాకరమైన సంఘటన అని తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య.. అన్నారు...జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్ పురం గ్రామానికి చెందిన ప్రియాంక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆమె, గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య విద్యను అభ్యసిస్తూ అర్ధాంతరంగా కన్నుమూయడం కలిచివేసిందని అన్నారు..ఈ కష్టకాలంలో భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని




కోరుకుంటూ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సరితమ్మ తెలియజేశారు..ప్రియాంక వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించడంతో పాటు,కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని,ప్రియాంక మృతికి కారణమైన నిందితులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు...

## 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ దళిత క్రైస్తవుల నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ.

**చిన్న చింతకుంట ఆగస్టు 10 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండల కేంద్రంలో దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం 1950 పార – 3 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తుకదం తొక్కిన దళిత క్రైస్తవులు. ఈ కార్యక్రమంలో మండలము లోని వివిధ గ్రామాలలోని అన్ని దళిత క్రైస్తవ సంఘాల నుండి పాస్టర్లు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దళిత క్రైస్తవుల హక్కులను కాపాడాలని సోమవారం చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో నినాదాలతో హోరెత్తించారు.బస్టాండ్ కూడలిలో గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపి వక్తలు





మాట్లాడారు. స్థానిక సంఘ పాస్టర్ రెవ, ఎస్ ఏ, గిడ్యోన్, చైర్మన్ రెవ.జి.మోషే నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా దళిత క్రైస్తవుల సంఘం అధ్యక్షుడు జి.జి. పౌలు, దళిత క్రైస్తవుల హక్కుల సంఘం ప్రతినిధులు ఎస్.శేఖర్,జి.ప్రతాప్,నెల్సన్,షెడ్రెక్,సురేశ్, శ్యామ్ మలగర్, పిలోగ్, సువార్త రాజ్ మొదలగు నాయకులు మాట్లాడుతూ1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సి. యాకోబు, ఎల్ ఎం, రాజు బాబు, పురుషోత్తం, అంబేద్కర్ సంఘం నాయకులు యూత్ వారు వివిధ గ్రామాల్లో నుండి చిన్నచింతకుంట, వడ్డేమాన్,ఎదులపూర్,మద్దూరు, ఉంద్యాల్, లక్ష్మీదేవి పురం,కురుమూర్తి,కౌకుంట్ల, నెల్లికొండి, పర్దిపూర్, సంఘాలలో నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ గోకులం యాదవ సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**హైద్రాబాద్ ఆగస్ట్ 10;**శ్రీ గోకులం యాదవ సంఘం బోడుప్పల్ – చెంగిచెర్ల, ఏకగ్రీవంగా యాదవ సంఘం ఎన్నికైంది.గౌరవ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ , మాజీ కార్పొరేటర్ రసాల వెంకటేష్ యాదవ్ , వ్యవస్థపాక అధ్యక్షుడు ముడేతుల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సటు నరేష్ యాదవ్,



ఉపాధ్యక్షులు తోకల కిషోర్ యాదవ్, గద్ద తిరుపతి యాదవ్, కోశాధికారి బోల ముకేష్ యాదవ్, ముఖ్య సలహా దారులుగా సటూ చిన్న బాలయ్య యాదవ్, బాల నరసింహ యాదవ్, ఎల్లుపుల మధునయ్య, సటు బంగారు యాదవ్, వల్లే నరసింహ యాదవ్,జెయింట్ సెక్రటరీ గా సరోజి శ్రీనివాస్ యాదవ్, బక్కతట్ల శంకర్ యాదవ్, వలపు రాజు యాదవ్,వెంకటస్వామి యాదవ్, ఆర్గనైజర్ :కడారీ నర్సింహ యాదవ్, గొడుగు రమేష్ యాదవ్, ఇనగంటి రవి యాదవ్, చేరా బోయిన చంద్రశేఖర్ యాదవ్, కడారీ శేఖర్ యాదవ్, భాగం శేఖర్ యాదవ్. వివిధ యాదవ సభ్యులు పల్గొన్నారు.

వార్తాతరంగాలు

ఆదివారం 09 ఆగస్టు 2026

## రికార్డు సృష్టించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తైక్వాండో అవార్డు...




నాగర్ కర్నూల్ ఆగస్టు 10( స్కై న్యూస్) లయన్స్ క్లబ్ లో విస్తృతంగా సేవలు అందించి అనేక అవార్డులు అందుకున్న మార్షియల్ ఆర్ట్స్ డిస్టిక్ చైర్ పర్సన్ లయన్ తేప్ప శ్రీనివాస్ పంచ్లు, కిక్కులు, బ్లాక్స్ లుఒకే గంటలో ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తైక్వాండో అవార్డును అందుకున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మరియు వారి బృందం పర్యవేక్షణలో హైదరాబాదులోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ మరియు సుమన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ఆయన అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎంతో పట్టుదలతో తేప్ప శ్రీనివాసులు వివిధ రంగాలలో రాణిస్తున్నారని సేవా కార్యక్రమాలలో కూడా తన వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని కొనియాడారు అవార్డును జే ఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ అధినేత మాస్టర్ గజేంద్ర కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు అవార్డు సొంతం చేసుకోవడం పట్ల జిల్లా లయన్స్ క్లబ్ సభ్యులు మరియు టైక్వాండో డిస్ట్రిక్ట్ సెక్రటరీ రవికుమార్ కోశాధికారి స్వాతి తో పాటు పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు

## కొందుర్గులో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" ప్రారంభం

**ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలి..**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొందుర్గు మండలంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ ఐక్యత, సమైక్యతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలని, ప్రతి గుండెలో భారతదేశం నిలవాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా దేశభక్తిని చాటాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు మువ్వన్నెల జెండాతో కళకళలాడేలా ప్రజలను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం, కో-కన్వీనర్ కార్తిక యాదవ్, సీనియర్ నాయకులు గుండేటి శివారెడ్డి, సున్నాల అంజయ్య, కారుకొండ సుధాకర్, లొద్దిల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్, రఘునాథ్ రెడ్డి, గోపి నర్సింలు, గాలి శివకుమార్, శ్రీనివాస్, వెంకటేష్, గిరి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూల నలో మత పెద్దల పాత్ర కీలకం


**కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట ఆగస్టు 10: (స్కైన్యూస్)**బాల్య వివాహాల నిర్మూల నలో మతపెద్దల పాత్ర కీలకమని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బాల్య వివాహాల నిరోధక చట్టం--2006ను సమర్థవం తంగా అమలు చేయడంతో పాటు, బాల్య వివాహాల నివారణలో మత పెద్దల పాత్రపై అవగాహన కల్పిం చేందుకు పూజారులు, ఖాజీలు, పాస్టర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సదస్సు ఈ నెల12 న ఉదయం 10.00 గంటలకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సింగారం 'ఠ' రోడ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలు, అలాగే బాల్య వివాహాలను అరిక ట్టడంలో మత పెద్దలు పోషించాల్సిన బాధ్యతలు, వారి పాత్రపై ఈ కార్యక్రమం లో ప్రత్యేకంగా అవగాహన కల్పించనున్నారన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయ తీల పరిధిలో ఉన్న పూజా రులు, ఖాజీలు, పాస్టర్లను గుర్తించి, వారికి వ్యక్తిగతం గా ఆహ్వానం అందించి, కార్యక్రమానికితప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీఅధికారి,మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారు లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలె క్టర్ ఆదేశించారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ఈ మత పెద్దలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## దివ్యాంగుల పరిరక్షణ నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం**



**తెలకపల్లి ఆగస్టు 10 (స్కై న్యూస్)** మండలంలో సోమవారం నాడు జిల్లా దివ్యాంగుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం, జిల్లా కార్యదర్శి మొల్గర పరశురాములు ఒక ప్రకటనలో తెలిపారు.మండల అధ్యక్షులుగా బోడ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగనూలు శివరాం, కోశాధికారిగా గువ్వల సుదర్శన్,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షులుగా చెటమోని కాంతయ్య,కార్యవర్గ సభ్యులుగా శ్యామ్,గణేష్, ఆంజనేయులు,శివప్రసాద్ గౌడ్, రవి,రాజు లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలోని దివ్యాంగుల సమస్యలపై పరిష్కార దిశగా కమిటీ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యానమోని రామకృష్ణ, వడ్డేమాన్ రాజు, మంతటి కృష్ణ, శేఖర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న పెద్ద చింత రేవులలో భీమన అమావాస్య ప్రత్యేక పూజలు....

**ఉత్తరాది మఠం పీఠాధిపతులచే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, రామాయణ ప్రవచనాలు...**

**స్వామిని దర్శించుకున్న ప్రతి భక్తునికి అన్న ప్రసాద పంపిణీ ఏర్పాటు...**

**ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు..**



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 10(స్కై న్యూస్):** ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 18వ శతాబ్దం నాటి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము లో ఈ నెల 12న బుధవారం నాడు ప్రత్యేకంగా భీమన (అత్తి) అమావాస్య ప్రత్యేక పూజలు , ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. బుధవారం నాడు అమావాస్య పురస్కరించుకొని బ్రహ్మ ముహూర్తంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం,విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు, పుష్పాలంకరణ,తమలపాత్ర ఆకు పూజలు,అష్టోత్తర నామావళి పూజలు,అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాది మఠం పీఠాధిపతులు ఉడిపి,పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాదీశ తీర్థ శ్రీపాదుల వారు, శ్రీ 1008 విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు తెల్లవారుజామున ఆరు గంటలకు ఆంజనేయ స్వామి వారికి కృష్ణానది దండోదక స్నానం,సంస్థాన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.9 గంటలకు తులసి పూజ, అర్చనలు,ఆకులు ఉన్నట్లు తెలిపారు.10.30 గంటల నుండి రామాయణ ప్రవచన కార్యక్రమం ఉన్నట్లు తెలిపారు.ఆలయంలో పవమాన హోమం,నవగ్రహ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు హోమ, ఇతర పూజలలో భక్తులు పాల్గొనుటకు 94408 07109, 9959251123, 9449934567, 9440770020 సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి అన్నప్రసాద కమిటీ వారిచే అన్న ప్రసాదం,నీటి వసతి, అల్పాహారం 3పూటలు ఉదయము,మధ్యాహ్నం,రాత్రి వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలోని భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# ప్రభుత్వాల వైఫల్యాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహా....**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 10( స్కై న్యూస్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ రాష్ట్ర సమితి సభ్యులు గుంత కోడూర్ సర్పంచ్ వార్ల వెంకటయ్య వివరించారు నియోజకవర్గం లోని తాడూరు మండల పరిధిలో నిర్వహిస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. పాపగల్ శిరసవాడ ఐతోల్ బలాన్ పల్లి గోవిందా పల్లి ఏటి దార్ పల్లి అంతారం యాదిరెడ్డిపల్లి ఆకు నెల్లికుదురు ఏశీగంపల్లి పొలమూరు గుట్టలపల్లి అల్లాపూర్ గుంతకోడూర్ గ్రామాలలో నిర్వహించిన సభలకు మండల కార్యదర్శి కుతుబుద్దీన్ అధ్యక్షత వహించక వారు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన నాటు నుండి ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ ప్రకటించి పూర్తిగా విఫలమయ్యారని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం లేదని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైంది అని నిలదీశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువస్తే సిపిఐ ప్రజా సంఘాలు కార్మికులు కలిసి నిర్వహించిన పోరాటం విజయం సాధించింది అన్నారు నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొట్టారని విమర్శించారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు దళిత గిరిజన వర్గాలకు పెద్దపీట వేయకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్ మండల సహాయ కార్యదర్శి వెంకటస్వామి ఉప సర్పంచ్ రామకృష్ణ సీనియర్ నాయకులు చంద్రయ్య గౌడ్ నిరంజన్ గౌడ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# నారాయణపేట...కొడంగల్ ఎత్తిపోతల్లో భారీ కుంభ కోణం

**భూ నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు**

**రైతులకు అండగా బిజెపి ఉంటుంది**


**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ**





**నారాయణపేట ఆగస్టు 10:( స్కైన్యూస్)** నారాయణపేట .కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భారీ అవినీతి కుంభకోణం జరుగుతున్నదని భూ నిర్వాసితుల కు అన్యాయం చేస్తే సహించేది లేదని రైతులకు అండగా బిజెపి నిలబడుతుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ స్పష్టం చేశారు.నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామ రైతులతో సోమవారం బిజెపి నాయకులు నాగు రావు నామాజీ,బిజెపి రాష్ట్ర నాయకులు పగుడా కుల శ్రీనివాసు లు,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు జిల్లానాయకులు సాయిబన్న,కిరణ్ ముఖా ముఖి కార్యక్రమం నిర్వ హించారు.బాధితుల రైతుల తో మాట్లాడి వారికి జరుగుతున్న అన్యాయంపై తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా వారు జయమ్మ చెరువు ను సైతం పరిశీ లించారు.అనంతర విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల కింద ఒక్క పేరపళ్ళ గ్రామంలోనే భారీ కుంభకోణం జరిగింద న్నారు.కుంభకోణం బయ టికి తీస్తామని,30 సార్లు సర్వే చేసిన రైతులకు ఎలాంటి లాభం చేకూర్చలే దని అన్నారు. సర్వే నంబర్ 11,92 ,87న భూమిలో ఎవరెవరు కాస్తూలో ఉన్నారు. అధికారులు ఏమి పట్టించుకోవడం లేద న్నారు.రైతులు భూమి ఇస్తున్న అధికారులు పెడచె విన పెడుతున్నార న్నారు. 100 ఎకరాలకు కొత్త పాసు బుక్కులు వస్తున్నాయనీ దీంతో అసలైన రైతులకు అన్యాయం జరుగుతుంద న్నారు.ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరిగిన సహించేది లేదని స్పష్టం చేశారు.అన్యాయం జరిగితే బీజేపీ రైతులకు అండగా నిలుస్తుందని ఉద్యమి స్తుందనీ తెలిపారు.101 సర్వేలో పరిస్థితి ఏమిటి సీఎం జిల్లా అయినా రైతు లకు పెద్ద ఎత్తున మోసం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్ర మే పంట నష్టం ఇస్తున్నా రు.రాజకీయ నాయకుల మాటలు అధికారులు వింటే గతంలో ఆర్డీవోకు పట్టిన గతే పట్టిస్తామని హెచ్చరించారు.ఈ అవినీ తిపై చర్యలు తీసు కోవాల ని,రైతులకు న్యాయం చేయాలని 20 రోజుల్లో అధికారుల్లో చలనం లేకపో తే బిజెపి ఉద్యమానికి శ్రీకారం చుడుతామని స్పష్టం చేశారు.

# వేముల్ నర్వ గ్రామంలో... ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**కేశంపేట ఆగస్టు 10( స్కై న్యూస్):** కేశంపేట మండలం వేముల నర్వ గ్రామం పరిధిలోని బల్జరాళ్ళ తండాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లో హర్ ఘర్ తిరంగా మండల ఇన్చార్జ్, మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ, దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతి ఒక్కరిలో పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మన జాతీయ జెండా మన దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని, ప్రతి కుటుంబం గర్వంగా జాతీయ జెండాను తమ ఇంటిపై ఎగురవేసి దేశభక్తిని చాటాలని సూచించారు.గ్రామంలోని ప్రతి ఇంటికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేరేలా ప్రజలను చైతన్యపరచాలని, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు స్థానికులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలతో దేశభక్తిని చాటారు.కార్యక్రమం జాతీయ సమైక్యత, దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రోళ్ళ రాధిక, షాద్ నగర్ ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, హర్ ఘర్ తిరంగా మండల కో, కన్వీనర్ కంచుకోట మహేష్, మండల జనరల్ సెక్రెటరీ కల్వకోలు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నర్సింలు, సీనియర్ నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి, వీరేందర్ నాయక్, పవన్ కుమార్ రెడ్డి, దాసరి మహేష్,వినోద్ నాయక్, శంకర్ నాయక్,చిన్న కిష్టయ్య, చత్రునయక్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, మహిళలు, చిన్నారులు, కార్యక్రమంలో పాల్గొన్నారు

# 'గుప్త నిధుల' పేరుతో మోసాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు..

**నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రాజేంద్రనగర్ పోలీసుల**

**రూ.కోటి వరకు మోసం చేసినట్లు గుర్తింపు**

**02 కార్లు, ఆటో, 02 బైక్‌లు, 04 సెల్‌ఫోన్లు, నకిలీ బంగారు నాణేలు స్వాధీనం**

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్):** ఇళ్ల కింద గుప్త నిధులు ఉన్నాయంటూ అమాయకులను నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ముఠాను శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రాజేంద్రనగర్ పోలీసుల సమన్వయంతో పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు కార్లు, ఆటో, రెండు మోటార్ సైకిళు ,, నాలుగు సెల్‌ఫోన్లు, 25 నకిలీ బంగారు పూత నాణేలు, ఆరు కిలోల బొగ్గు, నాలుగు కిలోల మట్టి, పూజా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో మహ్మద్ మునావర్ అలియాస్ మున్నా (36), సయ్యద్ అలీ అష్రఫ్ (40), మహ్మద్ హాజీ (25), మహ్మద్ సల్మాన్ (29) ఉన్నారు. ప్రధాన నిందితుడు మునావర్‌పై గతంలో బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోసం కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు మునావర్ తనకు గుప్త నిధులు వెలికితీసే ప్రత్యేక విద్య ఉందంటూ ప్రజలను నమ్మించేవాడు. అనంతరం తన సహచరులతో కలిసి ఇళ్ల కింద గుప్త నిధులు ఉన్నాయని చెప్పి బాధితులను నమ్మించేవారు. వారు సూచించిన ప్రాంతంలో గుంత తవ్వించి, ముందుగానే సిద్ధం




చేసుకున్న బొగ్గు, నకిలీ బంగారు నాణేలు ఉన్న సంచిని అందులో రహస్యంగా పెట్టేవారు. అనంతరం పూజలు నిర్వహించి బొగ్గు బంగారంగా మారడానికి సమయం పడుతుందని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయేవారు. ఈ విధంగా వివిధ ప్రాంతాల్లో సుమారు 11 మందిని మోసం చేసి దాదాపు రూ.కోటి వరకు వసూలు చేసినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 916/2026గా



కేసు నమోదు చేసి, బీఎన్ఎస్ సెక్షన్లు 318(4), 351(2), 61(2) ఆర్/డబ్ల్యూ 3(5) కింద దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గుప్త నిధుల పేరుతో మోసగాళ్లు ఎవరైనా ప్రజలను సంప్రదిస్తే వారి మాటలను నమ్మవద్దని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ ముఠా అరెస్టులో శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. రవి, ఎస్ఐలు కె. మన్సూర్ అలీ, నర్సింగరావు, ఎస్. శేషు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, రాజేంద్రనగర్ పోలీసులు సమన్వయంతో పనిచేశారు.

# అంబసత్రం సాగుదారులను గోసపెట్టొద్దు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**లక్ష్మీదేవిపల్లి మండలంలో సిపిఐ జనచైతన్య యాత్రకు అపూర్వ స్పందన**

**లక్ష్మీదేవిపల్లి ఆగస్ట్ 10( స్కై న్యూస్):** దశాబ్దాలుగా భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న అంబసత్రం భూముల పేద రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా పాలకులు గోసపెట్టడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కౌన్సిల్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో సాగింది. సీతారాంపురం, లాలూ తండా, కోరుకొండ, హేమచంద్రాపురం తదితర గ్రామాల మీదుగా సాగిన యాత్రకు ప్రజలు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సెంటర్లలో జరిగిన బహిరంగ సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ మండల పరిధిలోని 264 సర్వే నంబర్లోని ఐదు వేల ఎకరాల అంబసత్రం భూములను గిరిజన, గిరిజనేతర పేదలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. రికార్డుల్లో అనుభవదారులుగా ఉన్నప్పటికీ ఆ భూములపై చట్టబద్ధమైన హక్కులు లేవనే సాకుతో ప్రభుత్వం రైతు భరోసా నిలిపివేసిందని, బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు పెట్టుబడులు లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతూ తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు అనుమతులు ఎందుకు నిరాకరిస్తున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే సాగుదారులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని, నిర్మితమవుతున్న సీతారామ ఎత్తిపోతల జలాలను లక్ష్మీదేవిపల్లి మండల రైతాంగానికి







సాగునీరుగా పారించి భూములను సస్యశ్యామలం చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాకంటక విధానాలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుడిపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని, కార్మిక చట్టాలను రద్దు చేసి శ్రమజీవుల పొట్ట కొడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రజల మధ్య మత విద్వేషాల చిచ్చుపెడుతున్న కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బీజేపీ వైఖరి మారేవరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. టేకులపల్లిలో ఇల్లందు ఎమ్మెల్యే కొరం కనకయ్య యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కే కే ఫహీం, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, నిమ్మల రాంబాబు, కాటూరి రాము, జర్పుల ఉపేందర్, రత్నకుమారి, సర్పంచులు ఉపసర్పంచులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గునూరు విశ్వం జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్ ):** షాద్‌నగర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గునూరు విశ్వం జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై అగ్గనూరు విశ్వంను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అగ్గనూరు విశ్వంపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, 24వ వార్డు కౌన్సిలర్ అగ్గనూర్ విశాల విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రఘు నాయక్, బాలరాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, రఘుమారెడ్డి, గోపాల్, ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, చందులాల్, జాంగారి రవి, కత్తి చంద్రశేఖరప్ప, తంగడపల్లి శంకర్, వీరశం, సాయికుమార్, అగ్గనూర్ నందు, జయప్రకాష్, జైహింద్ రెడ్డి, మధువులు యాదవ్, అగ్గనూర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**మక్తల్ ఆగస్టు 10( స్కై న్యూస్)** ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా నెల 12న పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించే యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు వర్ణ కాడ శ్రీకాంత్ సోమవారం కోరారు కార్యక్రమానికి ముఖ్య వత్తగా సుధాకర్ హాజరవుతున్నారని వివరించారు యువ సమ్మేళనం విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ నరసింహ నాయకులు మహేష్ సాగర్ కురువ లింగం నరేందర్ బ్యాటరీ రాజు మంజునాథ్ రాజాగౌడ్ అంజన్ ప్రసాద్ అంజి నాగరాజ్ రాము రాహుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మాతృ వియోగానికి గురైన పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్):** మాజీ మంత్రి, చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్మమ్మ మృతి నేపథ్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సోమవారం పట్నం కుటుంబాన్ని పరామర్శించారు. బంజారాహిల్స్‌లోని పట్నం మహేందర్ రెడ్డి నివాసానికి దేవిడ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య చేరుకొని





పట్నం రుక్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రుక్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండి ప్రవీణ్ గౌడ్, శంకర్‌పల్లి నాయకులు బీ. వెంకట్ రెడ్డి, పొడుగు శ్రీనివాస్, సాంబశివరావు, జయరాం రెడ్డి తదితరులు ఉన్నారు.

## నీట్ పోటీ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులకు అభినందించి ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా నీట్ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వైష్ణవి, రక్షితలు నీట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించగా, షాద్‌నగర్



పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీకి చెందిన వై. ఆదిత్య ఎంసెట్‌లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన వైష్ణవి, రక్షితలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వైష్ణవి, రక్షితల ఉన్నత విద్యకు తన వంతు ప్రోత్సాహంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య, పోమాల్‌పల్లి స్వప్న భూపాల్ రెడ్డి, తుర్పుగడ్డ తండా సర్పంచ్ థౌర్య, మాజీ కౌన్సిలర్లు చేట్ల నర్సింహ, యుగేందర్, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, మధు, ఇప్పలపల్లి ఉపసర్పంచ్ సహదేవ్, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణం మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్ ):** షాద్ నగర్ మున్సిపాలిటీ లో షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం జన్మదినశీ సందర్భంగా ఆయన నివాసం లో శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, రఘుమారెడ్డి, సర్వర్ పాషా, నవీన్ కుమార్ అగ్గనూర్ రవితేజ వెంకట్ సాయి, విష్ణు మిల్క్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులది దిక్కుమాలిన లెక్క

**ఒక్కరు పార్టీ మారితే ఊరంతా మారినట్లు బిల్డప్ ఇస్తున్నారు**

**కాంగ్రెస్ నుంచి వెళ్లింది ఒక్క నర్సింహ మాత్రమే.. మిగతావారంతా బీఆర్ఎస్ కార్యకర్తలే**

**అయ్యవారిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం, అయ్యవారిపల్లి గ్రామంలో ఒక్క వ్యక్తి బీఆర్ఎస్‌లో చేరితే ఊరంతా తమ వెంట నడిచినట్లుగా ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని అయ్యవారిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి విమర్శించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లింది ఒక్క నర్సింహులు మాత్రమేనని, మిగతా వారంతా ఇప్పటికే బీఆర్ఎస్ కార్యకర్తలేనని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శివ తమ పార్టీ కార్యకర్తలనే కాంగ్రెస్ నుంచి వచ్చిన వారిగా చూపిస్తూ ప్రకటనలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. వాస్తవాలను పరిశీలించకుండా బీఆర్ఎస్ అగ్రనాయకులు సైతం నూతనంగా చేరిన వారికి కండువాలు కప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తమ పార్టీ కార్యకర్తలకు తామే కండువాలు కప్పి కాంగ్రెస్ నుంచి వచ్చినట్లు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలకు బీఆర్ఎస్ నాయకులు స్వస్తి పలకాలని భరత్ సింహారెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు వీర్లపల్లి శంకర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజాసేవ లక్ష్యంగా కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలు, పైరవీల కోసం పార్టీలు మారే వారికి కాంగ్రెస్‌లో స్థానం లేదని భరత్ సింహారెడ్డి స్పష్టం చేశారు.

# రంగారెడ్డి జిల్లాలో సాధారణ స్థాయిలో వర్షపాతం..

**సమగ్ర వర్షపాత నివేదిక వెల్లడి**

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 స్కై న్యూస్ ):** రంగారెడ్డి జిల్లాలో ఆగస్టు 9న నమోదైన వర్షపాతం వివరాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా వర్షపాతం సాధారణ స్థాయిలో కొనసాగుతోంది. జిల్లాలో ఆ రోజున మొత్తం 74.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. సగటున 2.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు జిల్లా సమగ్ర వర్షపాత నివేదిక వెల్లడించింది. మండలాల వారీగా చూస్తే కొందుర్గులో 137.9 మి.మీ., సరోరీర్‌నగర్‌లో 104.4 మి.మీ., షాబాద్‌లో 67.9 మి.మీ., కేశంపేటలో 56.5 మి.మీ., కందుకూరులో 57.6 మి.మీ., షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లోనూ వర్షపాతం నమోదైంది. కొన్ని మండలాల్లో వర్షపాతం అధికంగా ఉండగా, మరికొన్ని



మండలాల్లో సాధారణ స్థాయిలో నమోదైంది.జిల్లా ప్రస్తుత వర్షాకాల పరిస్థితిని పరిశీలిస్తే ఇప్పటివరకు 1,554.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 1,298.5 మి.మీ. తో పోలిస్తే జిల్లాలో వర్షపాతం అధికంగా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. మొత్తం మీద జిల్లా వర్షపాతం పరిస్థితిని సాధారణంగా వర్గీకరించారు. మొత్తం 27 మండలాల్లో పలు మండలాలు అధిక వర్షపాతం పరిధిలో ఉండగా, కొన్ని మండలాల్లో సాధారణ, మరికొన్ని ప్రాంతాల్లో లోటు వర్షపాతం నమోదైనట్లు నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా షాబాద్, కొందుర్గు, మొయినాబాద్, చేవెళ్ల, నందిగామ, ఫరూఖ్‌నగర్ తదితర మండలాల్లో సీజన్ పరంగా అధిక వర్షపాతం నమోదైంది.

వార్తాతరంగాలు

ఆదివారం 09 ఆగస్టు 2026

## ఆప్త మిత్రుని కుటుంబానికి పూర్వవిద్యార్థుల ఆపన్న హస్తం



**నారాయణపేట, ఆగస్టు 10 (స్కైన్యూస్)**చిన్ననాటి స్నేహం.. ఒకే తరగతి గదిలో చదువుకున్న అనుబంధం.. కాలం గడిచినా చెదరని ఆత్మీయ త.. ఆపద సమయంలో ఆ స్నేహబంధం మరోసారి వెలుగుచూసింది. తమతో కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబాన్ని ఆదుకునేం దుకు పూర్వ విద్యార్థులంతా ఒక్కటై మానవత్వాన్ని చాటుకున్నారు. నారాయ ణపేట జిల్లాలోని నారా యణపేట మండలం జాజా పూర్ గ్రామానికి చెందిన జీరీ ప్రకాష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తూ గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. ప్రకాష్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఆయన చిన్న నాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు సోమవారం జాజాపూర్ గ్రామానికి చేరు కుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.ఈ సందర్భంగా ప్రకాష్‌తో తమకున్న చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచే సుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, ఎలాంటి అవసరం వచ్చినా తమకు తెలియజేయాలని కుటుంబ సభ్యులకు భరో సా కల్పించారు.స్నేహం అంటే సంతోషాల్లోనే కాదు.. కష్టాల్లోనూ తోడుగా నిలవడమేనని పూర్వ విద్యార్థులు తమ చర్య ద్వారా చాటిచెప్పారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన పూర్వ విద్యార్థు లను గ్రామస్థులు అభినం దించారు.

## బీజేపీతో మళ్లీ పొత్తుకు శిరోమణి అకాలీదళ్ పార్టీ ప్రయత్నాలు



**ఛండీఘడ్ ఆగస్టు 10:**ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్రంలోని మోదీ సర్కారు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటుచేసి, నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చింది. అయితే, ఈ రాజ్యాంగ సవరణ బిల్లు మూడింట రెండొంతుల మెజార్టీ సాధించలేక వీగిపోయింది. దీంతో మరోసారి ఈ బిల్లును తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మద్దతు కూడగట్టి, ఎలాగైనా గట్టిక్కించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే బిల్లుకు తాజాగా ఎస్ఏడీ మద్దతు ప్రకటించింది.బీజేపీ, అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తుందనే ఊహాగానాల నడుమ కేంద్రంలోని మోదీ సర్కారు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు పంజాబ్‌కు చెందిన ప్రాంతీయ పార్టీ శిరోమణి అకాలీదళ్ బహిరంగంగా మద్దతు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ భేటీ అయిన మర్నాడే ఈ ప్రకటన వెలువడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. అకాలీదళ్.. బీజేపీ కూటమి ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని ఈ నిర్ణయం స్పష్టమైన సంకేతాన్ని ఇస్తోంది.కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రణాళికను సమర్థిస్తూ.. దేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలని బాదల్ శనివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో స్థానాలను సమానంగా 50 శాతం పెంచాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఎస్ఏడీ మద్దతు ఇస్తుందని తెలిపారు. "చండీగఢ్‌లో జరిగిన పార్టీ సీనియర్ నేతల సమావేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశాం.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం పోరాడిన సిక్కు గురువుల బోధనల నుంచి శిరోమణి అకాలీదళ్ స్ఫూర్తి పొందుతుంది. శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఇప్పటికే తన సభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఆదర్శంగా నిలిచింది. పార్లమెంట్ ముందుకు వచ్చిన కీలక అంశాలపై చర్చించిన అనంతరం, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించేలా న్యాయమైన డిలిమిటేషన్ జరగాలని భావిస్తున్నాం. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'అన్ని రాష్ట్రాల్లో 50% స్థానాల సమాన పెంపు' ప్రతిపాదనకు మేము మద్దతు ఇస్తున్నాం' అని బాదల్ వెల్లడించారు. ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో డిలిమిటేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టినప్పుడు అకాలీదళ్ దానిని తీవ్రంగా వ్యతిరేకించి, ప్రతిపక్షాలతో కలిసి వ్యతిరేకంగా ఓటు వేసింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పంజాబ్‌కు తక్కువ స్థానాలు పెరుగుతాయని, ఇది పంజాబ్‌కు వివక్షపూరితమైనదని అప్పట్లో పేర్కొంది. కానీ, ఇప్పుడు పొత్తు చర్చలు వేగం పుంజుకోవడంతో 50% స్థానాల పెంపు హామీతో ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. 2020లో వివాదాస్పద వ్యవసాయ చట్టాలతో బీజేపీ, అకాలీదళ్ మధ్య దాదాపు రెండున్నర దశాబ్దాల బంధం తెగిపోయింది. ఆ సమయంలో ఎన్డీయే కూటమి నుంచి అకాలీదళ్ బయటకు వచ్చింది. ఆ తర్వాత 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇరు పార్టీలు ఒంటరిగానే పోటీ చేశాయి. 2024 ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేకపోగా, అకాలీదళ్ కేవలం ఒక స్థానానికే పరిమితమైంది.పార్లమెంట్‌లో ప్రధానితో బాదల్ శుక్రవారం భేటీ కావడంతో కూటమి పునరుద్ధరణపై ప్రచారం మొదలైంది. పంజాబ్ బీజేపీ వర్గాలు, ఎస్ఏడి, ఆర్ఎస్ఎస్‌లతో పాటు కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన నేతలు కూడా పొత్తుకు అనుకూలంగా ఉన్నారు. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.గతంలో అకాలీదళ్ పెద్దన్న పాత్ర పోషించగా.. బీజేపీ చిన్న భాగస్వామిగా ఉండేది. కానీ, ఈసారి సమాన ప్రాతిపదికన పొత్తు ఉండాలని బీజేపీ కోరుతున్నట్లు సమాచారం. సీట్ల సర్దుబాటు వంటి వివరాలను తర్వాత చర్చించవచ్చని, పంజాబ్ పరిస్థితులను మెరుగుపరచడమే ప్రస్తుతం తమ ప్రాధాన్యత అని అకాలీదళ్ నేతలు చెబుతున్నారు

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట ఆగస్టు 10: (స్కైన్యూస్):**నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్లు నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు గురైనప్పుడు భయపడ కుండా ధైర్యంగా పోలీసుల ను సంప్రదించాలని ఆయ న కోరారు.విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థిను లు బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, కాలనీలు వంటి ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు గురైనప్పటికీ, ఉద్యోగ మహిళలు తమ కార్యాల యాల్లో వేధింపులకు గురైనప్పటికీ వెంటనే షీ టీమ్ పోలీసులకు సమా చారం అందించాలని సూచించారు. మహిళలు మరియు బాలికలపై జరిగే వేధింపుల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడ కుండా



ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహ కారం అందిస్తుందని తెలిపారు. మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు.జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామా లు, పట్టణాల్లో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియో గంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే సమయంలో అపరిచితు లతో వ్యక్తిగత సమాచా రాన్ని పంచుకోవద్దని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించా రు.మైనర్ బాలికలను వేధించడం, లైంగికంగా వేధించడం వంటి ఘటనల్లో సంబంధిత నిందితులపై పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని మహిళలు, బాలికలు లేదా వారి కుటుంబ సభ్యులు షీ టీమ్ ఫోన్ నెంబర్ 87126 70398 లేదా డయల్ 100 కు సమాచారం అందించా లని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని ఎస్పీ తెలిపారు .

# రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా 'జైల్ భరో' కార్యక్రమం...

### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 10 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత కమిటీల పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో 'జైల్ భరో' కార్యక్రమం నిర్వహించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపించారు. రైతులకు నష్టం కలిగించే విధానాలను కేంద్రం అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం వల్ల పేదలకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని అన్నారు. దేశంలో పేదలు మరింత పేదలుగా మారుతుండగా, పెద్ద కార్పొరేట్ సంస్థలు వేల







కోట్లకు ఎదుగుతున్నాయని, దీనికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రుద్రకుమార్, చంద్రమోహన్, అల్లి దేవేందర్, సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాడిగళ్ల భాస్కర్, దుబ్బాక రామచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. అంజయ్య, కందుకూరి జగన్, సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవార్డు అందుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

**మహబూబ్ నగర్, ఆగస్టు 10(స్కైన్యూస్ ):**ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న నేపథ్యంలో, వారి సేవలను గుర్తించిన ఆట (అమెరికా తెలుగు అసోసియేషన్) సంస్థ ప్రతిష్టాత్మకమైన 'కమ్యూనిటీ సర్వీస్ అవార్డు ను అమెరికా వేదికగా ఆయనకు ప్రదానం చేసింది. ప్రజాసేవకు కట్టుబడి అహర్నిశలు పనిచేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎమ్మెల్యేకి ఈ అవార్డు లభించడం ప్రత్యేకంగా నిలిచింది. అవార్డు అందుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన అనంతరం, మహబూబ్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సమాజ సేవలో ఎమ్మెల్యే గారు చూపుతున్న



నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం, ముఖ్యంగా విద్యాభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని నాయకులు కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, కార్పొరేటర్లు తాహెర్, ప్రశాంత్, ఫక్రు, షబ్బీర్ అహ్మద్, ఎంపి ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, యాదగిరి గౌడ్, మజ్జీద్, పాతూరి రమేష్, రాధ గోవర్ధన్, భాను చందర్, మోసిన్, నాయకులు మైత్రి యాదయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, బొట్టు శ్రీను, చెన్నయ్య, జాజి మొగ్గ నర్సింహులు, రాషెద్ ఖాన్, ఏర్పుల నాగరాజు, వర్థ రవి, తులసి రాం బండి మల్లేష్, అబ్దుల్ హక్, ఖాజా పాషా, తెలుగు గూడెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢ మాస వనభోజనాలు పాల్గొని అభివృద్ధి కి నిధులు సమాఖకూర్చుతామని ప్రకటించిన డా.వివేక్, స్వర్ణకుమారి

**మహబూబాబాద్,ఆగస్టు 10 (స్కైన్యూస్ )**జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆషాఢ మాస వనభోజనాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా. వివేక్, స్వర్ణకుమారి తమ సంగీభావం తెలియజేసి జర్నలిస్ట్ ల అభివృద్ధికి తమ సహకారం తప్పక అందిస్తామని హామీ ఇచ్చారు.త్వరలో కాలనీ కమిటీ హాల్ నిర్మాణానికి తమవంతుగా సహకరిస్తామని ప్రకటించడంతో జర్నలిస్టు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల మధ్య స్నేహభావం, ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని కాంగ్రెస్ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్ నిర్వాహకులు తెలిపారు. రోజువారీ వార్తా సేకరణలో ఎదురయ్యే ఒత్తిళ్లను పక్కనపెట్టి జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు ఒకచోట చేరి ఆహ్లాదకరంగా గడిపారు.వనభోజన కార్యక్రమంలో ప్రత్యేక వంటకాలు ఏర్పాటు చేసి అందరికీ భోజనాలు అందించారు. అనంతరం సరదా కార్యక్రమాలు



నిర్వహించి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జనాలు ఓట్లు రాలుస్తాయా...

**విజయవాడ, ఆగస్టు 10:**వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పర్యటనలు ఎప్పుడూ రాజకీయంగా చర్చనీయాంశంగానే మారుతుంటాయి. ఆయన ఎక్కడికి వెళ్లినా పెద్ద ఎత్తున ప్రజలు కనిపించడం సహజమే. గతంలో పార్టీ నాయకులు ప్రత్యేకంగా జనసమీకరణ చేపట్టేవారనే విమర్శలు వినిపించేవి. అయితే ఇప్పుడు పరిస్థితి మారిందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. జగన్ పర్యటనలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని, ఎవరినీ ప్రత్యేకంగా తీసుకురావాల్సిన అవసరం లేదని వారు వాదిస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళం తూర్పుగోదావరి జిల్లాల్లో జరిగిన పర్యటనల్లో కనిపించిన జనసందోహాన్ని ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు.అయితే ఈ పరిస్థితిని మరో కోణంలో కూడా రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు. పెద్ద ఎత్తున జనాలు రావడం రాజకీయంగా బలం చూపించినా, భద్రతా పరంగా మాత్రం సవాళ్లు పెంచుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. భారీగా ప్రజలు చేరడం వల్ల తొక్కిసలాటలు, ఆస్తి నష్టం లేదా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాంటి సంఘటనలు భవిష్యత్తులో రాజకీయంగానే కాకుండా చట్టపరంగానూ ఇబ్బందులు తీసుకురావచ్చని అంచనా వేస్తున్నారు.ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన పర్యటన సందర్భంగా ఒక మహిళకు చెందిన దుకాణం దెబ్బతినడం, పొగాకు బేళ్లపై కొందరు ఎక్కి తొక్కడం వంటి ఘటనలు చర్చకు వచ్చాయి. అలాగే శ్రీకాకుళం జిల్లాలో మహిళా ఎస్సై విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన తోపులాట కూడా వివాదాస్పదమైంది. ఈ సంఘటనలకు సంబంధించిన వీడియోలు, వివరాలను అధికార వర్గాలు ప్రత్యర్థి పార్టీ నాయకులు నమోదు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.గతంలో గుంటూరు జిల్లాలో జరిగిన మరో ఘటన కూడా తరచూ ప్రస్తావనకు వస్తోంది. ఒక పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లిన సమయంలో జరిగిన రద్దీలో మరో కార్యకర్త వాహనం కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై కేసు నమోదైంది. ఇలాంటి సంఘటనలు రాజకీయ కార్యక్రమాల్లో భద్రత ఎంత ముఖ్యమో గుర్తు చేస్తున్నాయి.ఇదే తరహా ఘటనలు దేశంలోని



ఇతర రాష్ట్రాల్లో కూడా చోటుచేసుకున్నాయి. తమిళనాడులో విజయ్ నిర్వహించిన భారీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలో కూడా భారీ జనసందోహం కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. బీహార్ లో ప్రశాంత్ కిశోర్ పాదయాత్ర సందర్భంగా భద్రతా సమస్యలు వెలుగులోకి వచ్చాయి.ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ సభలు, ర్యాలీలు, పాదయాత్రల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే కార్యక్రమాలపై ప్రభుత్వం, పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశముంది. భవిష్యత్తులో జగన్ చేపట్టే పాదయాత్ర లేదా ఇతర భారీ కార్యక్రమాలకు అనుమతులు, భద్రతా నిబంధనల విషయంలో మరింత కఠినమైన షరతులు విధించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ బలం చూపించడమే కాకుండా ప్రజల భద్రతను కాపాడటం కూడా అన్ని పార్టీల ప్రధాన బాధ్యత అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**జైలు కెళ్తే టిక్కెట్ గ్యారంటీ**

వైసీపీలో ఇపుడు కొత్త చర్చ సాగుతోంది. పార్టీ కోసం జనంలో ఉండి పోరాడామని ఎవరు చెప్పినా దానికి అధికారిక పత్రం ఏమి ఉంటుంది అన్నదే అంతా అనుకుంటారు. అదే ఏదో విధంగా జనంలోకి వచ్చి పోరాటాలు చేస్తే ఆ మీదట ఎటూ పోలీసులు కేసు కడతారు, అలా అరెస్టు అయి జైలు పాలు అయితే అది నేరుగా అధినాయకత్వం దృష్టిలోకి వెళ్తుందని తప్పకుండా అలాంటి వారికే టికెట్ దక్కుతుందని అంటున్నారు. వైసీపీలో ఈ అరెస్టులు జైళ్ళు ఇలా ఎంతో మంది నాయకులు గత రెండేళ్ళుగా ఎదుర్కొంటూ వచ్చారు, ఇపుడు మరింత మంది జైలులో ఉన్నారు, ఇంకొంతమంది జైలుకు వెళ్ళే బాటలో ఉన్నారని అంటున్నారు. వైసీపీ నేతలు ఎవరైనా అరెస్టు అయితే ఆ పార్టీ అధినాయకత్వం నుంచి భారీ రియాక్షన్ వస్తోంది. నేరుగా జగన్ ట్వీట్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మీద విమర్శలు కూడా అందులో చేస్తున్నారు. అంతే కాదు వారికి పరామర్శలు ఆ మీదట భారీ ప్రచారం వంటివి వెంటవెంటనే జరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో చూసుకుంటే శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి సీదరి అప్పలరాజు అరెస్టు అయితే జగన్ పరామర్శకు జైలు దాకా వెళ్ళి వచ్చారు. ఆ తరువాత కర్నూలు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే విరూపాక్షని అరెస్టు చేశారు. ఇపుడు శ్రీకాకుళంలో ఆముదాలవలస ఇంచార్జి చింతాడ రవి కుమార్ ని అరెస్టు చేశారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఆయనకు సంఘీభావం ప్రకటించారు. అధినాయకత్వం కూడా దీని మీద ఘాటుగా స్పందించింది. ఆముదాలవలస అంటే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అందరికీ గుర్తుకు వస్తారు. అలాంటి చోట 2024 ఎన్నికల తరువాత వైసీపీ అధినాయకత్వం చేసిన మార్పులలో భాగంగా యువ నేత అయిన చింతాడ రవికుమార్ కి ఇంచార్జి బాధ్యతలు అప్పగించింది. ఆయన నాటి నుంచి పార్టీని యాక్టివ్ గా చేస్తున్నారు. జగన్ తాజా శ్రీకాకుళం పర్యటనలో ఆయన భారీ జనాలతో తరలి వచ్చారు. ఈ సందర్భంగానే మహిళా ఎస్సైతో జరిగిన గొడవలో ఆయనను అరెస్టు చేశారు. ఇక ఇపుడు ఆయనకు ఆముదలవలస టికెట్ ఖరారు అయినట్లే అని అంటున్నారు. మరో వైపు భూ కబ్జా ఆరోపణల మీద మాజీ స్పీకర్ కుటుంబం ఇబ్బందులు పడుతోంది. దాంతో కూడా చింతాడ రవి కుమార్ కి కలసి వచ్చింది అని అంటున్నారు.

## ఉలవపాడులో పునాస మామిడికి డిమాండ్

**ఒంగోలు, ఆగస్టు 10:**ఏపీలో ఉలవపాడు మామిడి రైతుల పంట పండింది. ఈ సీజన్‌లో దొరికే పునాస రకం మామిడితో భారీ లాభాలు అందుకుంటున్నారు. ఈసారి కేజీ కాయలు రూ.50 వరకు పలుకుతున్నాయి.. దీంతో రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ నెలలో ఓనం పండగ కూడా ఉండటంతో మామిడి కాయలకు ఇంకా మంచి ధర వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. ఈ ఏడాది కాస్త లాభాలు వస్తాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా ఉలవపాడు మామిడి కాయలు బాగా ఫేమస్. బంగినపల్లి, రసాలు సహా పలు రకాల మామిడి కాయలు సీజన్‌లో దొరుకుతాయి. మార్చి నెలలో సీజన్ మొదలైతే.. జూన్ వరకు కొనసాగుతుంది. ప్రతి ఏటా సీజన్ ముగిశాక కూడా మామిడి రైతులు పునాస రకం కాయల ద్వారా ఆదాయం పొందుతున్నారు. కొన్నేళ్లుగా పునాస కాయలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది మాత్రం అలా కాదు.. పునాస కాయల ధరలు దుమ్మ రేపుతున్నాయి.. భారీగా లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు.ప్రకాశం జిల్లా గుడ్లూరు, ఉలవపాడు మండలాలు సహా అన్ని చోట్లా కలిపి పునాస మామిడిని ఐదువేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రధానంగా బంగినపల్లి, రసాలు, బెంగళూరు రకం కాయల సీజన్ తర్వాత.. జులై, ఆగస్టు నెలల్లో పునాస పంట చేతికి వస్తుంది. నాలుగైదు రోజులుగా ఈ పునాస రకం మామిడి కాయలకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. కేజీ రూ.50 వరకు పలుకుతోంది.. టన్ను రూ.50వేల వరకు ఉంది. గుడ్లూరు మండలంలో ప్రతి రోజూ నాలుగు టన్నలు వరకు కాయలు చెన్నై, బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ఉలవపాడుకు ఈ కాయల్ని తీసుకొచ్చి ఇతర రాష్ట్రాలకు లారీల ద్వారా పంపిస్తున్నారు.ఈ పునాస మామిడి కాయలు కేరళంలో నిర్వహించే ఓనం పండగకు వినియోగిస్తుంటారు. అందుకే కేరళం రాష్ట్రానికి ఎగుమతులు ఎక్కువగా పునాస కాయల్ని ఎగుమతి చేస్తుంటారు. ఆగస్టు నెలాఖరులో ఈ పండగ ఉండటంతో.. కాయల ధర మరింత పెరిగే అవకాశం ఉందని, లాభాలు వస్తాయని రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ ఏడాది బంగినపల్లి దిగుబడి బావుంది.. కానీ ధరలు మాత్రం లేవు. సీజన్ ముగిసే సమయంలో టన్ను రూ.60వేలు కూడా పలకలేదు. దీంతో రైతులు పెట్టుబడులు కూడా రాలేదని నిరాశ చెందారు.. ఈసారి పునాస రకం మామిడి కాయలకు మంచి ధర రావడంతో ఆ నష్టాల నుంచి కాస్త బయటపడతామని చెబుతున్నారు.

## 100 శాతం టెలికాం కనెక్టివిటీ



**విజయవాడ, ఆగస్టు 10:**ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కమ్యూనికేషన్ రంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని ప్రతీ మారుమూల గ్రామానికి, గిరిజన ప్రాంతాలకు సైతం నెట్‌వర్క్ సౌకర్యాన్ని చేర్చడం ద్వారా 100 శాతం టెలికాం కనెక్టివిటీని సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా టెలికాం ఆపరేటర్లను మరియు టవర్ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ఎన్నడూ లేని విధంగా భారీ రాయితీలను, సరికొత్త రాయితీ విధానాన్ని ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది.ఈ మెగా ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు మొబైల్ టవర్ల ఏర్పాటుకు ఎలాంటి అద్దె లేకుండా ఉచితంగా ప్రభుత్వ భూములను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనితో పాటు సదరు టెలికాం టవర్లకు అత్యంత తక్కువ ధరకే రాయితీపై విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించింది. టెలికాం ఆపరేటర్ల నుండి వచ్చే ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు వేగంగా పరిశీలించి, ఎక్కడా జాప్యం లేకుండా టవర్ల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో టవర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూములను తక్షణమే గుర్తించి కేటాయించాల్సిందిగా వివిధ శాఖల ప్రభుత్వ కార్యదర్శులను ఐటీ శాఖ కోరింది. అలాగే క్షేత్రస్థాయిలో ఈ భూముల కేటాయింపు ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా సహకరించాలని రాష్ట్ర ఐటీ రక్షణ శాఖ స్పష్టం చేసింది. డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఇంటర్నెట్, మొబైల్ సిగ్నల్స్ లేని ప్రాంతమంటూ లేకుండా పోతుందని, దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరియు డిజిటల్ సేవలు మరింత విస్తరిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

## బోనాల ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:**హిందూ సమాజమంటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు భయం. మైనారిటీ సంతుష్టీకరణ విధానాలనే ఆ పార్టీలు అవలంబిస్తున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. బీజేపీ మైనారిటీ సంతుష్టీకరణ విధానాలకు పూర్తి వ్యతిరేకం. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చరిత్రను ఎందుకు పాఠ్యాంశాల్లో చేర్చలేదు. టిప్పు సుల్తాన్ దీపావళి నాడు ఆలయంలో వెయ్యి మంది మహిళలను, పిల్లలను కాల్చి చంపిన నీచుడు. అట్లాంటి దుర్మార్గుడిని హీరో చిత్రీకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయన విగ్రహాలు పెట్టడం కరెక్టేనా? అయోధ్య రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్ నేతలు ఎందుకు వ్యతిరేకించారని ప్రశ్నించారు.వాస్తవాలు చెబితే కాంగ్రెస్ కు కడుపు మంటగా ఉంది. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారు సరే... నిధులేవి? హైదరాబాద్ లో 3, 400 ఆలయాలుంటే బోనాల ఉత్సవాలకు రూ.20 కోట్లు విదిలిస్తారా? రంజాన్ పండుగకు మాత్రం రూ.33 కోట్లు విడుదల చేస్తారా? బోనాల ఉత్సవాల్లో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. వాస్తవాలు ప్రస్తావిస్తే మతం పేరుతో చిచ్చు పెట్టాలని మాట్లాడతారా? రంజాన్ పండుగకు రూ.33 కోట్లు ఇస్తే...80 శాతం మంది హిందువుల పండుగకు ఇంకెన్ని కోట్లు ఇవ్వాలి. విదేశాలు నిషేధించిన తబ్లీగ్ జమాతే సంస్థ సభకు కూడా కాంగ్రెస్ రూ.2.40 కోట్లు విడుదల చేస్తారా? నేను హిందువుల కోసం బరాబర్ ప్రశ్నిస్తా ..గోమాతను వధిస్తే ప్రశ్నించాలా? వద్దా? హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తే ప్రశ్నించాలా? వద్దా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను నరికి చంపుతానంటే ప్రశ్నించవద్దా? నేను బరాబర్ సనాతన ధర్మం కోసం పని చేస్తా హిందువులంతా జాగ్రుతం కావాలని అన్నారు.

# రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు

**విశాఖపట్టణం, ఆగస్టు 10:**కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. ప్రస్తుత జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెలాఖరు నాటికి ప్రస్తుత జిల్లాపరిషత్ సభ్యుల పదవీకాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో పదవీకాలం పూర్తి అయిన తర్వాత కొత్త జిల్లాపరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త జిల్లా పరిషత్‌ల ఏర్పాటుపై రాష్టంలోని అన్ని జిల్లా పరిషత్ సీఈవోలతో ప్రభుత్వం సమావేశం కానుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే, రాబోయే నెలల్లో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వం జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత, 2022 ఏప్రిల్‌లో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే, పరిపాలనాపరమైన ఇబ్బందులను నివారించడానికి, అప్పటికే ఎన్నికైన జిల్లా పరిషత్ మండళ్లు.. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన తమ కార్యకలాపాలను కొనసాగించాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు ఇప్పటికీ ఉమ్మడి జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరవుతున్నారు.మరోవైపు కొత్త జిల్లాల కోసం ప్రత్యేక జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసి, వాటికి ప్రత్యేక కార్యాలయ భవనాలను సమకూర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచిస్తోంది. విశాఖపట్నం జిల్లా పరిషత్ మూడు జిల్లా పరిషత్‌లుగా.. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజుగా విభజించనున్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నం జిల్లా




పరిషత్ కార్యాలయం మాత్రం ప్రస్తుతం ఉన్న భవనం నుంచే తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది.విశాఖపట్నం జిల్లా పరిషత్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఉన్న ఉద్యోగులలో సుమారు 60 శాతం మందిని 24 మండలాలు కలిగిన అనకాపల్లి జిల్లాకు, 30 శాతం మందిని 11 మండలాలు కలిగిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన 10 శాతం మందిని కేవలం నాలుగు మండలాలు మాత్రమే ఉన్న విశాఖపట్నం జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల యంత్రాంగాలు ఇప్పటికే కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాల కోసం తగిన భవనాలను, స్థలాలను గుర్తించాయి.

**లోకల్ బాడీ ఎన్నికల తర్వాత కేబినెట్**

మంత్రులు మౌనంగా ఉంటే సహించేది లేదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. ముఖ్యంగా టీడీపీ మంత్రులకు ఆయన ఈ విషయంలో ఇప్పటికే చాలా సార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చాలా మంది మంత్రులు మౌనంగా ఉండడం.. కనీసం పన్నెత్తు విమర్శ కూడా చేయకపోవడంతో సీఎం మరోసారి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయమే టెలీ కాన్ఫరెన్సు నిర్వహించిన సీఎం చంద్రబాబు.. మంత్రులకు వారి బాధ్యతలను గుర్తు చేసినట్టు తెలిసింది.ఫైళ్ల క్లియరెన్సు, శాఖలపై పట్టు విషయంలో రెండున్నరేళ్లు అవుతున్నా.. ఇప్పటికీ ఐదుగురు టీడీపీ మంత్రులు పట్టు పెంచుకోలేక పోయారని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఇక, ప్రత్యర్థులు చేస్తున్న దాడిని ఎదుర్కొనడంలో దాదాపు సగం మంది మౌనంగానే ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంకా.. ప్రతి విషయాన్నీ తాను చెప్పాలంటే కుదరదని.. ఇక నుంచి అయినా.. మిషన్ మోడ్‌తో పనిచేయాలని సూచించారు. ప్రత్యర్థులు రెచ్చిపోతున్నా.. మంత్రులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.ఇక, స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రులకు బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఒక్క చోట కూడా.. కూటమి పార్టీలు ఓటమి చవి చూడకూడదని స్పష్టం చేశారు. ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. అదే సమయంలో మీడియా ముందుకు రావడం.. ప్రజలకు మంచిని వివరించడం చేయాలని చెప్పారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా.. దాని తాలూకు ఫలితం ఓట్ల రూపంలో మారకపోతే.. ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.తానే స్వయంగా మంత్రుల పనితీరును పరిశీలించనున్నట్టు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లాల ఇంచార్జ్ మంత్రులు.. అసలు జిల్లాల్లో పర్యటించడం లేదని తనకు నివేదికలు అందాయన్నారు. ముఖ్యంగా అంతర్గత పోరును తగ్గించాలని చెబుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇది సరికాదన్న ఆయన -పనితీరు మెరుగు పరుచుకోని వారు.. ఆలోచన చేసుకోవాలి“ అని పరోక్షంగా హెచ్చరించారు. వచ్చే స్థానిక ఎన్నికల తర్వాత.. ఫలితాన్ని బట్టి మార్పులు ఉండే అవకాశం ఉందని ఆయన పరోక్షంగా మంత్రి వర్గ ప్రక్షాళనపై సంకేతాలు ఇచ్చేశారు.

# జనసేన పవర్ ఫుల్ ప్లాన్

**విజయవాడ, ఆగస్టు 10:**జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైలెంట్ గా తన పని తాను చేసుకుని పోతున్నారు. ఒక వైపు పార్టీ అధినేతగా జనసేనను సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. మరో వైపు ఉప ముఖ్యమంత్రిగా తన దగ్గర ఉన్న ప్రాధాన్యత కలిగిన శాఖలను పూర్తిగా అవగాహన చేసుకుని వాటి పనితీరులో మెరుగుదల చూపిస్తున్నారు. అటవీ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేయించి అడవి తల్లి బాట పేరుతో వారికి దారి చూపిస్తున్నారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. పనిలో పనిగా పర్యావరణ శాఖ మీద కూడా ఆయన దృష్టి పెట్టారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన పంచదార్ల వద్ద అక్రమ మైనింగ్ జరుగుతోందని తెలిసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నో మైనింగ్ జోన్ గా ప్రకటించాలని కూడా సూచించారు.ఇక పార్టీ పరంగా చూస్తే పవన్ కళ్యాణ్ బూత్ లెవెల్ నుంచి జనసేనను పటిష్టం చేసే కార్యక్రమం ముమ్మరం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికే పెద్ద పీట వేస్తున్నారు. అంతే కాక వారు జనసేనలో ఏళ్ళ తరబడి పనిచేసేలా ఉండడమే అర్హతగా చూసుకుంటున్నారు. రేపు జరిగే స్థానిక ఎన్నికల్లో జనసేన జెండా ఎత్తిన వారికే సీట్లు అన్న విధానం కూడా తీసుకుని రావాలని చూస్తున్నట్లుగా



చెబుతున్నారు. ఈ విధంగా జనసేనను నమ్ముకుంటే తమకు న్యాయం జరిగింది అన్నది పార్టీ క్యాడర్ అంతా అనుకుని సుదీర్ఘ కాలం పాటు గట్టిగా నిలబడేలా జనసేన అధినాయకత్వం పక్కాగా ప్రణాళికలను రచిస్తోంది అని అంటున్నారు. ఇక దైనందిన విషయాల్లో ప్రత్యర్థుల మీద విమర్శలు ఉంటూ ఉంటాయి. వైసీపీ మీద ప్రతీ రోజూ విమర్శలు చేసే విధానానికి జనసేన దూరంగా ఉంటోంది. అందుకే ఆ పార్టీ తన లక్ష్యాలను ఏమిటో నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా ముందుకు సాగుతోంది అని అంటున్నారు. వారిని వీరు వీరిని వారు విమర్శించుకోవడం వల్ల ఉపయోగం లేదని మీడియాలో హైప్ క్రియేట్ కావడం తప్ప గ్రౌండ్ లెవెల్ లో ఏమీ ఉండదని జనసేన భావిస్తోంది. అందుకే జనసేన ఈ తరహా విమర్శల రాజకీయానికి దూరంగా ఉంటోంది అని అంటున్నారు. ఇక జనసేన 2029 ఎన్నికల మీదనే తన చూపు నిలిపింది అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు పొత్తులో భాగంగా కోరాలీ అంటే ముందు పార్టీగా బలపడాల్సిన అవసరం ఉందని జనసేన నమ్ముతోంది. పార్టీకి బూత్ లెవెల్ నుంచి క్యాడర్ అలాగే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలతో పాటు నియోజకవర్గాన్ని నడిపించే బలమైన నాయకత్వం ఉంటే కచ్చితంగా ఎక్కువ సీట్లు తీసుకోవచ్చు అని భావిస్తోంది. వచ్చే ఎన్నికలు జనసేనకు ఒక విధంగా కీలకం అని అంటున్నారు. ఎక్కువ సీట్లు తీసుకుని 2024 మాదిరిగానే సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో గెలిస్తే కచ్చితంగా ఆ తరువాత ఏర్పడే ప్రభుత్వంలో ముఖ్యమైన పాత్ర పోషించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తోంది అని అంటున్నారు. మొత్తానికి జనసేన దీర్ఘ కాలం ఆలోచనలు చేస్తోంది. అందుకే సైలెంట్ గానే పవన్ తన పని ఏంటో చేసుకుని పోతున్నారు అని అంటున్నారు.

# బిజినెస్

## 'యూపీఐ చెల్లింపులపై చార్జీలు'.. ఫోన్‌పే సీఈవో కీలక ప్రకటన..!




యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు పడతాయంటూ జరుగుతున్న చర్చకు ఫోన్‌పే సీఈవో సమీర్ నిగమ్ తెరదించారు. సాధారణ వినియోగదారులు యూపీఐ ద్వారా డబ్బు పంపేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. 'భారతీయ వినియోగదారులందరికీ యూపీఐ ఉచితంగానే ఉంటుంది' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. లోక్‌సభలో కొత్త పన్ను సవరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించే అంశంపై చర్చ మొదలైంది. దాంతో యూపీఐ వాడితే సామాన్యుల నుంచి కూడా ఛార్జీలు వసూలు చేస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎండీఆర్ ఉంటే అది వ్యాపార సంస్థల పరిధిలోనే ఉంటుందని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలిపింది. చిన్న దుకాణాలు, కిరాణా వ్యాపారులు యూపీఐ చెల్లింపులు స్వీకరించేందుకు ఎలాంటి ఎండీఆర్ చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. డిజిటల్ చెల్లింపులు స్వీకరించే వ్యాపారులు పేమెంట్ సేవల సంస్థలకు చెల్లించే రుసుమునే ఎండీఆర్ అంటారు. కొత్త నిబంధనల ప్రకారం రూ.2,000 కు మించిన కొన్ని వ్యాపార సంబంధిత ఎలక్ట్రానిక్ చెల్లింపులపై 0.25 శాతం నుంచి 0.4 శాతం వరకు ఎండీఆర్ విధించే అవకాశం ఉంది. వ్యక్తిగతంగా ఒకరి నుంచి మరొకరికి చేసే యూపీఐ చెల్లింపులకు ఇది వర్తించదు. కొత్త బిల్లు యూపీఐ వినియోగదారులపై నేరుగా ఛార్జీలు విధించడం లేదని పీసీఐ స్పష్టంచేసింది. దాదాపు పదేళ్లుగా బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ, ఆర్‌బీఐ కలిసి యూపీఐ వ్యవస్థ నిర్వహణ, సైబర్ భద్రత, మోసాల నివారణ వంటి ఖర్చులను భరిస్తున్నాయి. ఇకపై ఈ వ్యవస్థకు స్థిరమైన ఆర్థిక నమూనాపై చర్చ జరుగుతున్నది.

## భారత్‌లో ఏఐ ఎఫెక్ట్.. కోతల కంటే కొత్త ఉద్యోగాలే ఎక్కువ!

కృత్రిమ మేధ రాకతో టెక్ కంపెనీల్లో వరుస లేఆఫ్‌లు కలవరపెడుతున్నప్పటికీ.. ఏఐ వల్ల పని చేసే విధానం మారుతుందనేది నిపుణుల మాట. అందుకు తగ్గట్లుగానే భారత్‌లో ఏఐ కారణంగా కోతల కంటే కొత్త ఉద్యోగాల సృష్టే ఎక్కువగా జరిగిందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. లేఆఫ్‌లతో పోలిస్తే భారత్‌లో ఏఐ ఆధారిత నియామకాలు దాదాపు మూడు రెట్లు ఉన్నట్లు నోమురా అధ్యయనంలో తేలింది. 2022 నుంచి 2026 ఆగస్టు మధ్య భారత కంపెనీలు ఏఐ కారణంగా 31,921 లేఆఫ్‌లు (ఝుఎశీటటం) చేపట్టాయి. ఇదే సమయంలో 83,100 ఏఐ ఆధారిత నియామకాలు చేపట్టినట్లు అధ్యయనం వెల్లడించింది. ఏఐ చాట్‌బాట్‌లను వినియోగించడంతో చాలా కంపెనీలు తమ సపోర్ట్ టీమ్స్‌లో కోతలు చేపట్టినట్లు నోమురా తెలిపింది. అయితే, ఏఐ ఆధారిత డిమాండ్‌ను భర్తీ చేసేందుకు ఐటీ సేవల గ్రాడ్యుయేట్ల నియామకాలు పెరిగినట్లు పేర్కొంది. ఏఐ విధానాల వల్ల భారత్, దక్షిణ కొరియా లాంటి దేశాల్లో రెండంచెల కార్మిక మార్కెట్ సృష్టి జరిగిందని ఈ అధ్యయనం తెలిపింది. కృత్రిమ మేధ కారణంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు డిమాండ్ తగ్గగా.. వ్యాపార కార్యకలాపాల్లో అనుభవజ్ఞులైన ఉద్యోగులకు అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొంది. గత నాలుగేళ్లలో ఆసియా వ్యాప్తంగా 1.3 లక్షలకు పైగా ఏఐ ఆధారిత నియామకాలు జరిగినట్లు నోమురా వెల్లడించింది. ఇందులో 90శాతం టెక్నాలజీ రంగంలోనే ఉన్నట్లు తెలిపింది. ఇదే సమయంలో ఆసియా కంపెనీలు 60,654 ఉద్యోగులను తొలగించాయని, అందులో 60 శాతం ఆర్థిక సేవల రంగంలోనే అని అధ్యయనం పేర్కొంది. అయితే, ఈ గణాంకాలు కార్మిక శక్తిపై ఉన్న అసమాన ప్రభావాలను కప్పిపుచ్చుతున్నాయని నోమురా హెచ్చరించింది.

# బంగారం ధరలకు మళ్లీ రెక్కలు.. తలకిందులైన రేట్లు!

బంగారం ధరలు ఈ వారం మళ్లీ పరుగులు పెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ఏకంగా 7 శాతానికి పైగా లాభపడి, ఎనిమిది నెలల్లోనే అత్యుత్తమ వారపు పనితీరును నమోదు చేసింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు సుమారు 4,336 డాలర్లకు చేరగా, ట్రేడింగ్‌లో 4,350 డాలర్ల సమీపంలో ఏడు వారాల గరిష్ఠాన్ని తాకింది. బలహీనమైన అమెరికా ఉద్యోగాల డేటా, తగ్గుతున్న ముడిచమురు ధరలు, వడ్డీ రేట్లపై మారుతున్న అంచనాలు పసిడి ర్యాలీకి ప్రధాన కారణాలుగా నిలిచాయి.



**బంగారానికి పెరిగిన డిమాండ్**

అమెరికా జూలై నాన్-ఫార్మ్ పేరోల్స్ అనూహ్యంగా 23 వేల ఉద్యోగాలు తగ్గడం మార్కెట్లను ఆశ్చర్యానికి గురిచేసింది. జూన్ గణాంకాలను కూడా దిగువకు సవరించడంతో అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలు పెరిగాయి. దీంతో ఫెడరల్ రిజర్వ్ సమీప సమావేశంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశం తగ్గిందన్న అంచనాలు బలపడ్డాయి. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు పెరిగినప్పుడు బాండ్లపై రాబడులు, డాలర్ బలహీనపడే అవకాశం ఉండటంతో వడ్డీ ఆదాయం ఇవ్వని బంగారానికి డిమాండ్ పెరుగుతుంది.

మరోవైపు ముడిచమురు ధరలు తగ్గడం కూడా బంగారానికి కలిసొచ్చింది. చమురు ధరలు తగ్గితే ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొంత తగ్గే అవకాశం ఉంటుంది. దీంతో 'హయ్యర్ ఫర్ లాంగర్' వడ్డీ రేట్ల అంచనాలు బలహీనపడతాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి, సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లుతున్న నిధులు పసిడి ధరలకు అదనపు మద్దతు ఇస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు కూడా ప్రస్తుత ర్యాలీలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం 2026 రెండో త్రైమాసికంలో సెంట్రల్ బ్యాంకులు 288.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. ఏడాది ప్రాతిపదికన ఇది 62 శాతం పెరుగుదల. దక్షిణ కొరియా సెంట్రల్ బ్యాంక్ కూడా 13 ఏళ్ల విరామం తర్వాత తిరిగి బంగారం కొనుగోలు చేయడం అధికారిక రంగంలో పసిడిపై ఆసక్తి ఇంకా బలంగానే ఉందన్న సంకేతాలను ఇస్తోంది.

**పెరిగింది రూ.8వేలు పైనే..**


ఇక హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌ను పరిశీలిస్తే.. ఆగస్టు 8న 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,52,350గా ఉంది. 22 క్యారెట్ల ధర రూ.1,39,650గా నమోదైంది. వారం ప్రారంభంలో అంటే ఆగస్టు 1న 24 క్యారెట్ల ధర రూ.1,44,220, 22 క్యారెట్ల ధర రూ.1,32,200గా ఉండగా.. వారం రోజుల్లో 24 క్యారెట్లపై రూ.8,130, 22 క్యారెట్లపై రూ.7,450 పెరిగింది.

**మరో భారీ బుల్‌రన్ అవుతుందా?**

అయితే ఈ ర్యాలీని నేరుగా మరో భారీ బుల్‌రన్‌గా నిర్ధారించడం తొందరపాటు అవుతుందని విశ్లేషకుల అంచనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వృద్ధి బలంగా కొనసాగడం, అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరగడం, మార్కెట్లలో రిస్క్ అప్పటైట్ తిరిగి రావడం వంటి అంశాలు బంగారంపై ఒత్తిడి తీసుకురావచ్చు. అలాగే ధరలు ఇప్పటికే అధిక స్థాయిలో ఉండటంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగితే స్వల్పకాలంలో తీవ్ర హెచ్చుతగ్గులు కనిపించే అవకాశం ఉంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ కూడా ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం కొంతకాలం పరిమిత శ్రేణిలో కదలవచ్చని పేర్కొంది. అదే సమయంలో ఆర్థిక మందగమనం, కొత్త భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు లేదా ధరలు తగ్గినప్పుడు కొనుగోళ్లు పెరగడం వంటి అంశాలు కలిసి వస్తే బంగారం మళ్లీ 4,500 డాలర్ల స్థాయిని దాటే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అంటే ప్రస్తుత ర్యాలీకి దీర్ఘకాలిక బలం ఉన్నప్పటికీ, మధ్యలో ధరల కరెక్షన్, లాభాల స్వీకరణ వంటి పరిణామాలు తప్పక చూడాల్సి ఉంటుంది.

## పోకో ఎం8 పవర్ ఫోన్ విడుదల.. మీడియం బడ్జెట్‌లో పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే

చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ పోకో నుంచి తాజాగా మీడియ బడ్జెట్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదలైంది. పోకో ఎం8 పవర్ పేరుతో ఈ నెల 3న ఈ ఫోన్ విడుదలైంది. ఆగష్టు 7నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో సేల్‌కు అందుబాటులో ఉంది. పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే వంటి ఫీచర్లున్నాయి. బ్లాక్, గ్రీన్, బ్లేజ్ ఆరెంజ్ కలర్స్‌లో లభ్యం. కీలక ఫీచర్లివి. 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, 1,800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 4 జనరేషన్ 4 ప్రాసెసర్, యూఎఫ్ఎస్ 2.2, 8,000 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ సెల్ బ్యాటరీ, 45 వాట్స్ వైర్డ్ ఛార్జింగ్, 22.5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్ బేస్డ్ హైపర్ ఓఎస్3, నాలుగేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్లపాటు సెక్యూరిటీ అప్‌డేట్స్, ప్లాస్టిక్ ఫ్రేమ్ బ్యాక్ కవర్, ఐపీ 65 రేటింగ్, 8.4 ఎంఎం థిక్‌నెస్, 225 గ్రామ్స్ బరువు, 50 ఎంపీ రేర్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఫుల్ హెచ్‌డీ వీడియో రికార్డింగ్, 6జీబీం128 జీబీ (ధర రూ.24,999), 8జీబీం128 జీబీ (ధర రూ.27,999). డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు వర్తిస్తాయి.



# క్రికెటర్ల గాయాలపై బీసీసీఐ గరంగరం

## బెంగళూరులో నేడు అత్యవసర సమీక్ష..!

ఇటీవల భారత క్రికెటర్లు తరచూ గాయాల బారిన పడడం.. సిరీస్ మధ్యలోనే స్క్వాడ్ నుంచి వైదొలగడం చూస్తున్నాం. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్‌లు చివరకు శ్రీలంక పర్యటన మొత్తానికి దూరమవ్వడం పట్ల బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అసలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఏం జరుగుతోంది? ఆటగాళ్లు ఎందుకు త్వరగా కోలుకోవడం లేదు? అనే అంశంపై అత్యవసర సమీక్షకు సిద్ధమవుతోంది బీసీసీఐ. విదేశీ పర్యటనల్లో భారత ఆటగాళ్లు ఈమధ్య తరచూ గాయపడుతున్నారు. ఫలితంగా.. కొత్త కాంబినేషన్లు ప్రయత్నించడం, అవి బెడిసికొట్టి జట్టు విజయావకాశాల్ని దెబ్బతీయడం మామూలైపోయింది. పునరావాసంలో ఉండి.. ఫిట్‌గా తిరిగి వస్తారనుకుంటే.. బరువెక్కి కొందరు, గాయాలు నయమవ్వక కొందరు కీలక సిరీస్‌లకు దూరమవుతున్నారు. శ్రీలంక పర్యటనకు బుమ్రాతో పాటు సాయి సుదర్శన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి అత్యవసర సమీక్ష చేయనుంది. దాంతో, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా హుటా హుటిన శనివారమే బెంగళూరుకు బయల్దేరాడు. అక్కడ సీఓఈ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌తో ఆదివారం అతడు రిహాబిలిటేషన్ తీరుతెన్నులు పరిశీలించి.. అసలేం జరుగుతుందో తెలుసుకోనున్నాడు.




**గాయపడింది వీరే..**

జాతీయ సీనయర్ జట్టుతో పాటు జూనియర్ స్థాయిలో ఆడే క్రికెటర్లు ఎవరైనా గాయపడితే.. వారిని బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపుతుంది బీసీసీఐ. అక్కడ వైద్యబృందం, ఫిట్‌నెస్ నిపుణుల పర్యవేక్షణలో వీరు మెరుగవుతారు. అయితే.. ఇటీవల కాలంలో పరిస్థితి మాత్రం ఆందోలన కలిగిస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఆరుగురికి పైగా సీనియర్ ఆటగాళ్లు సీఈఓలో కోలుకుంటున్నారు. హార్దిక్ పాండ్యా(క్వాడ్రిసెప్స్ గాయం), బుమ్రా(మోకాలి వాపు), సాయి సుదర్శన్(కుడి బొటన వేలికి గాయం), హర్షిత్ రాణా(తొడకండరాల గాయం), నితీశ్ రెడ్డి(తొడ కండరాల గాయం), వాషింగ్టన్ సుందర్(క్వాడ్రిసెప్స్ గాయం), రంజీ ట్రోఫీ సమయంలో ఆకాశ్ దీప్(వెన్ను కింది భాగంలో ఎముకలు విరగడం).. ఇలా గాయాల చిట్టా పెద్దదే. అందుకని.. సీఓఈలో ఆటగాళ్లపై ఎలాంటి శ్రద్ధ పెడుతున్నారు? ఎలాంటి శిక్షణ ఇస్తున్నారు? అనే విషయాల గురించి లక్ష్మణ్‌తో ఆగస్టు 9, ఆదివారం బీసీసీఐ సెక్రటరీ సైకియా సుదీర్ఘంగా చర్చించనున్నాడు.

## అభిమానులకు గుడ్‌న్యూస్.. టికెట్ లేకుండానే టీమిండియా మ్యాచ్ చూసేయొచ్చు..!



క్రికెట్ అభిమానులకు శ్రీలంక క్రికెట్ తీపికబురు చెప్పింది. స్వదేశంలో భారత జట్టుతో జరుగనున్న రెండు టెస్టుల సిరీస్‌ను టికెట్ లేకున్నా స్టేడియానికి వెళ్లి ఉచితంగా వీక్షించే అవకాశం కల్పించింది. ఆగస్టు 15 నుంచి సిరీస్ మొదలుకానున్నందున యువతరానికి క్రికెట్‌పై ఇష్టాన్ని, టెస్టులపై ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో శ్రీలంక క్రికెట్ ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టుకు ఆదరణ తగ్గుతున్న వేళ టికెట్ ఫ్రీ ఎంట్రీ నిర్ణయంతో స్టేడియం నిండుతుందని ఎస్ఎల్‌సీ భావిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-26లో కీలకమైన సిరీస్ ఆడుతున్నాయి భారత్, శ్రీలంక. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో వరసగా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన రెండు జట్లు విజయంతో ముందంజ వేయాలనే కసితో ఉన్నాయి. ఈ నేపథ్యంలో లంక పర్యటనకు వెళ్లింది టీమిండియా. వరల్డ్ క్లాస్ బ్యాటర్లతో నిండిన భారత జట్టుతో మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇంకేముంది శ్రీలంక క్రికెట్‌కు టికెట్ల అమ్మకాలతో భారీ ఆదాయం వస్తుందనుకున్నారంతా. కానీ, లంక బోర్డు మాత్రం ఫ్యాన్స్ స్టేడియానికి రండి. ఉచితంగా మ్యాచ్ చూడండి అని ప్రకటించింది. క్రికెట్‌ను ఇష్టపడే వారిని తమ కుటుంబసభ్యులతో కలిసి స్టేడియానికి వచ్చి మ్యాచ్ వీక్షేందుకు వీలుగా ఈ ఫ్రీ ఆఫర్ ఇచ్చింది. అంతేకాదు గాలే, కొలంబో స్టేడియంలో ఏ గేటు నుంచి టికెట్ లేని వారిని అనుమతించనున్నారు అనేది కూడా స్పష్టం చేసింది. గేటు నంబర్ 3, 4, 5, 7 నుంచి ఉచితంగా మ్యాచ్ చూసేందుకు వచ్చిన వారిని సిబ్బంది లోపలికి పంపించనున్నారు. టీ20ల రాకతో టెస్టులు చూసేవారి సంఖ్య క్రమేపీ తగ్గుతున్న నేపథ్యంలో తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు శ్రీలంక క్రికెట్ వెల్లడించింది. మూడు రోజుల వామప్ మ్యాచ్ అనంతరం ఆగస్టు 15న గాలే స్టేడియంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత్, శ్రీలంక మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది.

# స్పోర్ట్స్

## పడిక్కల్ భారీ శతకం..

### జడ్డూ, సుతార్ జోరుతో కుదేలైన లంక బౌలర్లు..!




శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు సన్నాహక మ్యాచ్‌లో భారత జట్టు ఆదిలో తడబడినా చివరకు నిలబడింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్ ) భారీ శతకంతో రెచ్చిపోయాడు. కేఎల్ రాహుల్(41), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్.. ఆఖరి ఓవర్ వరకూ క్రీజునంటుకుపోయాడు. మానవ్ సుతార్(41) సైతం గొప్పగా ఆడడంతో టీమిండియాను ఆలౌట్ చేయాలనుకున్న లంక బౌలర్ల ఆశలు ఆవిరయ్యాయి.ల వామప్ మ్యాచ్‌లో భారత బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్((142 నాటౌట్) శతకంతో భారీ స్కోరందించాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(0) డకౌటైన తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్ మూడో స్థానంలో నేను ఆడగలను అని చాటుకుంటూ శతకంతో చెలరేగాడు. కేఎల్ రాహుల్(40), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన ఈ కుర్రాడు లంక బౌలర్లను విసిగించాడు.

**పంత్, జురెల్ ఫ్లాప్**


యశస్వీ వికెట్ అనంతరం రాహుల్, పడిక్కల్ దూకుడుగా ఆడారు. అర్ధ శతక భాగస్వామ్యంతో లంక బౌలర్ల సహనాన్ని పరీక్షించిన ఈ ద్వయాన్ని కేశర నువాంత(1-40) విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన రిషభ్ పంత్(2), ధ్రువ్ జురెల్(1) లు విఫలమైన చోట క్రీజునంటుకున్న పడిక్కల్ ఒత్తిడికి లోనవ్వకుండా స్కోర్ బోర్డును నడిపించాడు. ఆఖర్లో మానవ్ సుతార్(41) సైతం రాణించగా భారత్ స్కోర్ దాటింది. అనంతరం గుర్నూర్ బ్రార్(36 నాటౌట్) జతగా లంక ఎక్స్ఐ బౌలర్లను కాచుకున్న పడిక్కల్ అజేయంగా నిలిచాడు. దాంతో, రెండో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 6 వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 6 రన్స్ వెనకబడి ఉందంతే. మొదట బ్యాటింగ్ చేసిన లంక 363-8 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఆదివారం ఆఖరి రోజు కావడంతో వామప్ మ్యాచ్ డ్రాగా ముగియడం ఖాయం.



# ఆసుపత్రి పాలైన అవికా గోర్

## 104 డిగ్రీల జ్వరంలోనూ షూటింగ్ చేసిన 'చిన్నారి పెళ్లికూతురు'

టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన 'బాలికా వధు' (చిన్నారి పెళ్లికూతురు) ఫేమ్ అవికా గోర్ ప్రస్తుతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమె ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అవికా గోర్ భర్త మిలింద్ చంద్వానీ సోషల్ మీడియా వేదికగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు. గత ఐదు రోజులుగా ఆమె ఏకంగా 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తన వృత్తిపై ఉన్న అంకితభావాన్ని చాటుకున్నారు. నిర్మాతలకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఆమె తీవ్ర అనారోగ్యంలోనూ షూటింగ్‌లలో పాల్గొనడమే కాకుండా, ఒక యాడ్ షూట్ కోసం ఢిల్లీకి కూడా ప్రయాణించారు. అయితే నీరసం మరియు జ్వరం మరింత పెరగడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఆమె నటించిన సరికొత్త హిందీ మ్యూజిక్ ఆల్బమ్ 'బుఖార్' (జ్వరం) విడుదలైన రోజే ఆమె నిజంగానే జ్వరంతో ఆసుపత్రిపాలవడం గమనార్హం. ఆసుపత్రి మంచంపై నుంచే తన పాట విడుదలైన విషయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె, తన ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతోందని, డెంగ్యూ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని పేర్కొంటూ విక్టరీ సింబల్ చూపించారు. బాలనటిగా కెరీర్ ప్రారంభించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.



# కొరియన్ కనకరాజు'.. ఫస్ట్‌డే కలెక్షన్స్ ఎంతంటే..

చాలా రోజుల తర్వాత మెగాహీరో వరుణ్ తేజ్ డీసెంట్ హిట్ కొట్టాడు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. నిన్న(ఆగస్ట్ 7) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి..తొలి రోజు మిశ్రమ స్పందన లభించింది. కథగా చూస్తే ఈ హారర్ కామెడీ రొటీన్ అయినప్పటికీ.. కామెడీ సీన్లు వర్కౌట్ అయ్యాయని పలు వెబ్‌సైట్లు తమ రివ్యూల్లో పేర్కొన్నాయి. అయితే టాక్‌తో సంబంధం లేకుండా తొలి రోజు ఈ చిత్రం భారీ వసూళ్లనే సాధించింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 10.20 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మధ్యకాలంలో వరుణ్ నటించిన చిత్రాలేవి ఫస్ట్‌డే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేదనే చెప్పాలి. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రితికా నాయర్ హీరోయిన్‌గా నటించింది. సత్య, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.

# రవితేజ 'ఇరుముడి' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్.. భీమవరంలో గ్రాండ్‌గా రిలీజ్!

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై బజ్ క్రియేట్ చేసిన మేకర్స్.. ఇప్పుడు అతిపెద్ద ప్రమోషనల్ అప్‌డేట్‌కు సిద్ధమయ్యారు. అదే 'ఇరుముడి' థియేట్రికల్ ట్రైలర్. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 12న 'ఇరుముడి' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్‌కు కేవలం కొద్ది రోజుల ముందు ఆగస్టు 12న ట్రైలర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




# నాని--సుజీత్ 'బ్లడీ రోమియో'లో హీరోయిన్‌గా లెనిన్ బ్యూటీ

**మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్?**

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సెన్సేషనల్ డైరెక్టర్ సుజీత్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు. ఇప్పటికే 'ఓజీ'తో తన మార్క్ చూపించిన సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది. ఇప్పటివరకు ఈ సినిమాలో నాని సరసన ఎవరు హీరోయిన్‌గా నటించనున్నారనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను ఈ ప్రాజెక్ట్ కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజీత్, నిర్మాతలు ఇప్పటికే భాగ్యశ్రీతో చర్చలు జరిపినట్లు, కథతో పాటు తన పాత్ర నచ్చడంతో ఆమె కూడా ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలుకా' వంటి చిత్రాల్లో నటించి తన పరిధిని పెంచుకున్నారు. ఇక అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సేకు మరింత క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పాటు, సినిమా విజయం ఆమెకు వరుస అవకాశాలు తెచ్చిపెడుతోంది. ఒకవైపు వరుస విజయాలతో నాని మంచి ఫామ్‌లో ఉండగా.. మరోవైపు 'ఓజీ'తో సుజీత్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఇద్దరి కలయికలో 'బ్లడీ రోమియో' తెరకెక్కనుండటంతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారన్న వార్త నిజమైతే నాని--భాగ్యశ్రీ జోడీకి ఇదొక కొత్త కాంబినేషన్ కానుంది.



# దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు



భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు సిద్ధమవుతున్న వేళ దేశ ప్రజలంతా 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం పిలుపునిచ్చారు. మన త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం మాత్రమే కాకుండా, దేశం కోసం ఎప్పటికప్పుడు అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అందించే శక్తి అని మోదీ అభివర్ణించారు. ఆదివారం రోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందేశం ఇచ్చారు. హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో ఉత్సాహంగా పాల్గొని, వికసిత్ భారత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలన్న సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రజల్ని కోరారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలని అభ్యర్థించారు. ఇంకా ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారానికి ఒక ప్రత్యేకత ఉందని మోదీ పేర్కొన్నారు. మన జాతీయ గేయం వందేమాతరం రూపకల్పన జరిగి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకల్ని వందేమాతరానికి అంకితం ఇవ్వడం గర్వకారణమని వెల్లడించారు.

2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా ప్రచారం ఇప్పుడు కోట్లాది మంది పౌరులు స్వచ్ఛందంగా పాల్గొనే జాతీయ సంప్రదాయంగా మారింది. దీని ద్వారా ప్రజలకు త్రివర్ణ పతాకంతో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం సహా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల్ని గుర్తు చేసుకోవడం, దేశభక్తి, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాలు. ఈసారి ఆగస్టు 6న హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌ను లాంఛ్ చేయగా ఆగస్ట్ 9 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### సెల్ఫీ విత్ తిరంగా, బైక్ ర్యాలీలు, ప్రత్యేక పోటీలు

ఇక 150 ఏళ్లగా 'వందేమాతరం' దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలిస్తోందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ఇండిపెండెన్స్ డే సందర్భంగా అదే స్ఫూర్తి ప్రతి వీధిలో, ప్రతి ఇంటిలో ప్రతిధ్వనించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక్కడ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రజలు దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఈసారి క్యాంపెయిన్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు, తిరంగా ర్యాలీలు, తిరంగా కచేరీలు, బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో త్రివర్ణ పతాక రంగులతో ప్రత్యేక అలంకరణలు, లైటింగ్ కార్యక్రమాలు, వినూత్న కాన్సర్ట్‌లు, రంగోలి పోటీలు కూడా ఏర్పాటు చేయనున్నారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దానితో సెల్ఫీ తీసుకొని ఆ ఫొటోను ష్టుతీస్త్రష్టుతీఅతీఘఅస్త్రు.ఎశీఎ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని అధికారులు కోరారు.

### దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు


హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా జోరందుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పుదుచ్చేరిలో ఆదివారం రోజు ఈ హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్నారు. మురుగా థియేటర్ సిగ్నల్ వద్ద ఈ యాత్రను నిర్వహించగా భారీ సంఖ్యలో జనం భాగస్వాములయ్యారు. తమిళనాడులోని తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ఈ యాత్రకు హాజరయ్యారు. ఇక త్రివర్ణ పతాకం దేశ గర్వం, ఐక్యతకు ప్రతీక అన్నారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్. ప్రధాని మోదీ నాయకత్వంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరి హృదయంలో త్రివర్ణ పతాకాన్ని భాగం చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఇక హర్ ఘర్ తిరంగా 2026ను దేశవ్యాప్తంగా దేశభక్తి పండగగా జరుపుకోవాలని మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు.

### 'డూ ఆర్ డై' పిలుపు స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపు

ఇంకా అండమాన్ నికోబార్ దీవుల నుంచి మణిపుర్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, సిక్కిం వరకు పలు ప్రాంతాల్లో ఆదివారం తిరంగా యాత్రలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. అండమాన్ రాజధాని శ్రీ విజయపురంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రారంభించారు. ఆగస్టు క్రాంతి దివస్ సందర్భంగా ఫ్లాగ్ పాయింట్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. 1942 ఆగస్ట్ 8న మహాత్మా గాంధీ ఇచ్చిన 'డూ ఆర్ డై' పిలుపు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. భారత్ ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని దేశ ప్రయోజనాలు, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి డెహ్రాడూన్‌లోని గాంధీ పార్క్‌లో నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు వేలాది మందితో కలిసి తిరంగా యాత్ర నిర్వహించారు. జమ్మూకశ్మీర్ పుల్వామా జిల్లాలో కూడా నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో వందలాదిగా విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మణిపుర్ ఇంఫాల్‌లో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో సీఎం ఖేమ్‌చంద్ సింగ్, సిక్కిం గ్యాంగ్‌టక్‌లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు డీఆర్ థాపా తిరంగా యాత్ర నిర్వహించారు. మొత్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం, దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత, దేశభక్తి సందేశాన్ని విస్తృతంగా చాటుతోంది.

# పీఓకేలో మారుతున్న సమీకరణాలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) అసెంబ్లీ ఎన్నికల వేళ రావల్‌కోట్ ప్రాంతం ప్రస్తుతం అశాంతి, నిరసనలతో అట్టుడుకుతోంది. ఇస్లామాబాద్ పాలకుల ఏకపక్ష నిర్ణయాలు, స్థానిక ప్రజల ఆకాంక్షల అణచివేత, జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చిన వారి రాజకీయ ఆధిపత్యం నేపథ్యంలో దశాబ్దాలుగా స్థానికుల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న వ్యతిరేకత ఒక్కసారిగా పెల్లుబికింది. పాకిస్థాన్ ప్రభుత్వం, ఆ దేశ ఆర్మీ స్థానిక ప్రజల ఆకాంక్షలను కాలరాస్తూ, వారి రాజకీయ హక్కులను అణచివేస్తుందన్న కారణంతో పీఓకేలోని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో జులై 27 నుంచి ఆగస్టు 1 మధ్యకాలంలో ఈ ప్రాంతంలో పరిస్థితులు పూర్తిగా అదుపుతప్పాయి. స్థానిక హక్కుల పరిరక్షణను కోరుతూ ప్రజలు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు ఆగ్రహంతో భద్రతా బలగాలకు చెందిన వాహనాలను దగ్ధం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భద్రతా బలగాలు పలుచోట్ల జరిపిన కాల్పుల్లో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.

### నిరసనలకు కారణాలు ఏంటి?

స్థానిక ప్రజల ఆకాంక్షలను పాకిస్థాన్ ఆర్మీ, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి పీఓకే జనాల్లో ఉంది. దశాబ్దాల క్రితం జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చి వచ్చి స్థిరపడిన వారు రాజకీయ ఆధిపత్యం చలాయించడం ఈ అసంతృప్తికి ఆజ్యం పోసింది. స్థానిక ఆకాంక్షలను పక్కనపెట్టి, పూర్తిగా పాకిస్థాన్ జాతీయ అజెండాకు అనుకూలంగా వలసదారులు వ్యవహరించడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం తెప్పించింది. గిల్గిత్-బాల్టిస్థాన్ స్వయం ప్రతిపత్తిని కుదించేందుకు జరిగిన ప్రయత్నాలు, ఆ ప్రాంతాలను సాధారణ ప్రావిన్సులుగా మార్చాలన్న ఇస్లామాబాద్ పాలకుల ఆలోచనలు ఈ అగ్నికి మరింత ఆజ్యం పోశాయి. ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పట్టు బిగించాలని చూస్తున్న ఇస్లామాబాద్ పాలకులు, దశాబ్దాలుగా ఇక్కడి ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ వస్తున్నారు. ఇక్కడ సరైన ప్రజాస్వామ్య వ్యవస్థను అమలు చేయకుండా ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ వచ్చింది.

### 370 రద్దు తర్వాత పరిణామాలు

2019లో ప్రధాని నేతృత్వంలోని కేంద్రం ఆర్టికల్ 370ని రద్దు చేసింది. జమ్మూకశ్మీర్‌కు ఉన్న స్వయంప్రతిపత్తి హోదాను రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా గుర్తించింది. ఈ పరిణామం సరిహద్దు అవతలి వైపు ఉన్న పీఓకేలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ముఖ్యంగా గిల్గిత్-బాల్టిస్థాన్‌తో పాటు పీవోకేలోని ఇతర ప్రాంతాల్లో స్థానిక రాజకీయ పార్టీలకు ఓ రకంగా ధైర్యాన్ని నూరిపోసింది. ఈ ప్రాంతాలను పాకిస్థాన్ రాజ్యాంగ చట్రంలోకి బలవంతంగా తీసుకురావడానికి, ప్రత్యేక హోదాను తొలగించడానికి ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి. 2020లో ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ ప్రభుత్వం గిల్గిత్-బాల్టిస్థాన్‌కు 'తాత్కాలిక ప్రావిన్షియల్ హోదా'ను కల్పించే ప్రయత్నం చేసింది. ఈ హోదా ఇస్తే అంతా ఈ ప్రాంతానికి మంచే జరుగుతుందని నమ్మించింది. కానీ, స్థానికులు దానికి ఒప్పుకోలేదు. తమ ప్రాంతానికి శాశ్వత హోదా తేలేనంత వరకు దీనిని పాకిస్థాన్‌లో అధికారికంగా కలిపేయడం చట్టవిరుద్ధమంటూ వారు నినదించారు. తాత్కాలిక హోదా ముసుగులో పాకిస్థాన్ తమ ప్రాంతాన్ని శాశ్వతంగా ఆక్రమించుకోవాలని చూస్తోందని అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ విధానాలకు వ్యతిరేకంగా ఒక కొత్త తరహా ప్రతిఘటనకు సిద్ధమయ్యారు.

### రాజకీయ ఆధిపత్యం వలసదారులదే

పీఓకే అసెంబ్లీ ఎన్నికలు జులై 27, ఆగస్టు 2, ఆగస్టు 10 తేదీల్లో మూడు విడతలుగా జరిగాయి. పీఓకే లెజిస్లేటివ్ అసెంబ్లీలో మొత్తం 53 స్థానాలు ఉండగా, జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చిన శరణార్థుల కోసం ప్రత్యేకంగా 12 స్థానాలు రిజర్వ్ చేశారు. ఇందులో జమ్మూ, కశ్మీర్ వారికి చెరో 6 స్థానాలను కేటాయించారు. పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఈ శరణార్థులు పాకిస్థాన్ జాతీయ పార్టీల తరపున ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రతి ఎన్నికల్లోనూ ఫలితాలను శాసిస్తున్నారు. అయితే, ఈ 12 మంది సభ్యులు పీవోకే స్థానిక ప్రజల ఆకాంక్షలను ఏమాత్రం ప్రతిబింబించడం లేదని, కేవలం పాకిస్థాన్ రాజకీయ ప్రయోజనాలే నెరవేరుస్తున్నారని స్థానికులు గట్టిగా నమ్ముతున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కశ్మీర్‌ను తమ 'ధమని'గా అభివర్ణిస్తూ, వేర్పాటువాద ఉద్యమానికి మద్దతునిచ్చాయి. ఈ నేపథ్యంలో కశ్మీర్ నుంచి వచ్చిన వారిని వ్యతిరేకిస్తే అది ద్రోహంతో భావన ఒకప్పుడు ఉండేది. రానురానూ పాకిస్థాన్ ప్రభుత్వాలు వారికి ఇచ్చే ప్రాధాన్యత పెరగడం, స్థానికుల మనోభావాలను పట్టించుకోకపోవడం జరుగుతూ వచ్చింది. శరణార్థుల రాజకీయ ప్రాభవం కూడా భారీగా పెరిగింది. ఈ పరిణామాలతో స్థానిక ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకున్నాయి.

### అప్పుడు జమ్మూకశ్మీర్‌లో, ఇప్పుడు పీఓకేలో హింస

ఒకప్పుడు జమ్మూకశ్మీర్‌లోని 10 జిల్లాల్లో ఎన్నికలు ఉంటే భారీగా బలగాలను మోహరించేవారు. పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా బలగాలను కేటాయించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి జమ్మూకశ్మీర్‌లో లేదు. కానీ, అలాంటి ఉద్రిక్త పరిస్థితులు పీఓకేలో తలెత్తున్నాయి హింసాత్మక వాతావరణం జమ్మూకశ్మీర్ నుంచి పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌కు పాకింది. గతంలో జమ్మూకశ్మీర్‌లో ఎలాంటి వ్యతిరేకత ఉండేదో, ఇప్పుడు అక్కడి ప్రజలు పూర్తిగా పాకిస్థాన్ వ్యతిరేకంగా మారుతున్నారు.

### జేఏఏసీ ఎన్నికల బహిష్కరణ- అట్టుడికిన ముజఫరాబాద్

కశ్మీర్, ఎల్ఓసీ అవతలి వైపు నుంచి స్వల్పకాలిక బస లేదా శాశ్వతంగా స్థిరపడేందుకు వచ్చిన వారికి ఒకప్పు స్వాగతం పలికిన పీఓకేలోని ముజఫరాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తతలో దద్దరిల్లింది. ఎన్నికలలో భాగంగా ముజఫరాబాద్‌లో నిర్వహించిన రెండో దశ పోలింగ్‌లో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. అక్కడ ఉన్న మొత్తం 1,483 పోలింగ్ కేంద్రాలలో కేవలం 209 కేంద్రాలను మాత్రమే సాధారణమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించింది. మిగిలిన అన్ని కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా పేర్కొన్నదన్నదంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో ఏర్పాటైన 'జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ' (జేఏఏసీ) జమ్మూకశ్మీర్ శరణార్థుల కోసం కేటాయించిన 12 రిజర్వ్‌డ్ స్థనాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తోంది. స్థానిక హక్కులు, పౌర సమస్యలపై పోరాడుతున్న జేఏఏసీ ఈ ఎన్నికలను బహిష్కరించింది. తద్వారా స్థానికుల ఆకాంక్షలకు బలమైన గొంతుకగా నిలిచింది. స్థానికులను రెచ్చగొడుతుందన్న కారణంతో ప్రభుత్వం ఈ సంస్థపై నిషేధం విధించినప్పటికీ దీనికి ఉన్న ప్రజల మద్దతు మాత్రం ఏమాత్రం తగ్గలేదు.

### ఉగ్రవాద స్థావరాలపై తీవ్ర ప్రభావం

పీఓకేలో పెరుగుతున్న ప్రజాగ్రహం ఆ ప్రాంతంలో దశాబ్దాలుగా వేళ్లూనుకున్న ఉగ్రవాద సంస్థలు, కమాండర్లపై పెను ప్రభావం చూపే అవకాశం ఉంది. హిజ్బుల్ ముజాహిదీన్ వంటి గ్రూప్‌లకు చెందిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు భారత భద్రతా బలగాల మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నారు. వీరికి ఇప్పటివరకు స్థానికంగా లభిస్తున్న మద్దతే ప్రధాన రక్షణగా నిలుస్తోంది. చేపకు నీరు ఎంత ముఖ్యమో, ఉగ్రవాద గ్రూప్‌లకు స్థానికుల మద్దతు అంత ముఖ్యం. ఈ చందంగా ఇప్పుడు స్థానిక ప్రజల్లో పాకిస్థాన్, దాని అనుకూల శక్తులపై అసంతృప్తి పెరిగిపోతుండటంతో, ఈ ఉగ్రవాద స్థావరాలకు లభిస్తున్న ఆదరణ క్రమంగా సన్నగిల్లుతోంది.

## యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది

నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. అమిత్ షా ఏదో ఒకరోజు సమాధానం చెప్పక తప్పదన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పటానికి బదులు వారినే క్షమిస్తున్నానని ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్?' (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమంలో ఓ విద్యార్థి తనతో పంచుకున్న ఆవేదనను రాహుల్ 'ఎక్స్' ద్వారా ఆదివారం పంచుకున్నారు.

ఉన్న భూమి అమ్మి, అదీ చాలక అప్పులు చేసి మరీ పరీక్షకు సిద్ధమైతే చివరికి దక్కిందేమీ లేదని బాధిత విద్యార్థి వాపోయినట్లు రాహుల్? చెప్పారు. ఇప్పుడు తనకు ఏదారీ కనిపించటం లేదని అతడు తనతో చెప్పినట్లు తెలిపారు. ఇది ఆ విద్యార్థి వైఫల్యం కాదని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వలేని ప్రస్తుత వ్యవస్థ వైఫల్యమని ఆయన విమర్శించారు. యువతే దేశానికి వెలుగు అని, వారికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

### 'యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది'

ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశపు గొప్ప బలం యువతేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, యువ భారతీయులకు తమ గళాలను, ఆందోళనలను వినిపించడానికి, తమ హక్కులు, కలలు, ఆకాంక్షల కోసం పోరాడటానికి ఒక వేదికను అందించడంలో ఐవైసికి ఉన్న ప్రాముఖ్యాన్ని ఎక్స్?లో ప్రస్తావించారు."ఐవైసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ సభ్యులందరికీ శుభాకాంక్షలు. భారతదేశపు అతిపెద్ద బలం దాని యువతే. యువ భారతీయులకు ఒక వేదికను అందించడంలో ఐవైసికి అద్భుతమైన చరిత్ర ఉంది. యువత తమ గొంతుకనను వినిపించడంలో, వారి సమస్యలను లేవనెత్తడంలో, వారికి వ్యతిరేకంగా రూపొందించిన వ్యవస్థతో పోరాడడంలో, ఐవైసి ప్రతి అడుగులోనూ వారికి అండగా నిలుస్తుంది" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, రాహుల్ గాంధీ ఉత్తర్?ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని కెపి గ్రౌండ్‌లో శనివారం 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

### ఐవైసీని ఎప్పుడు స్థాపించారు?

భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగమైన భారత యువజన కాంగ్రెస్ 1960 ఆగస్టు 9న స్థాపించారు. ఈ పార్టీ గతంలో కాంగ్రెస్ పార్టీలోనే ఒక భాగంగా ఉండేది. ఆ తర్వాత,అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దీనిని ఒక అనుబంధ సంస్థగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం, ఈ సంస్థలో రెండు కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈ సంస్థ 'శక్తి సూపర్ షీ' అనే ప్రచారంతో సహా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది0. అయితే, వీటి ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ పార్టీతో మహిళల దేశవ్యాప్త అనుబంధాన్ని, భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బలోపేతం చేయడం. ఇతర కార్యక్రమాల్లో భారత్ జోడో నాయకత్వ కార్యక్రమం, పెహ్లా ఓటు, ఇందిరా ఫెలోషిప్, యువత హక్కుల కోసం గళం విప్పడం వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉదయ భాను చిబ్, కృష్ణ అల్లవారు ఈ సంస్థకు అధ్యక్షుడిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

### ఆదివాసీలే అసలైన యజమానులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం(ఆగస్టు 9) సందర్భంగా దేశంలోని ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ రాహుల్? గాంధీ ఎక్స్?లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీలే దేశపు అసలైన యజమానులని, వారి విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు భారతదేశానికి లభించిన అమూల్యమైన వారసత్వ సంపదగా ఆయన కొనియాడారు. భూమి, అటవీ సంపదపై వారికి ఉన్న హక్కులతో పాటు, వారి అస్తిత్వం ఆత్మగౌరవం కోసం సాగే పోరాటంలో వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళు లర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు..

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137